
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ

UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 207 | ది. 23-10-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 207 | Date : 23-10-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


# ఏపీ-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేందుకు సహకరించండి

- షిప్ బిల్డింగ్ నుంచి డేటా సెంటర్ల వరకు ఏపీలో అపారమైన అవకాశాలు
- యూఏఈలోని తెలుగువారి అభివృద్ధికి తోడ్పాటు అందించండి
- మోదీ చొరవతోనే దేశంలో విప్లవాత్మక మార్పులు
- దుబాయ్‌లోని భారత ఎంబసీ ప్రతినిధులతో జరిగిన భేటీలో సీఎం చంద్రబాబు





**దుబాయ్,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్–యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులను కోరారు. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిధ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. గూగుల్ సంస్థ విశాఖలో అతిపెద్ద డేటా ఏఐ హబ్ 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడులు పెడుతోందని సీఎం వారికి వివరించారు. ఏపీకి 1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు. యూఏఈ దేశాల సావరీన్ ఫండ్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపైనా వారితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా దుబాయ్ సహా వివిధ దేశాల కంపెనీలకు వివరించాలని ఎంబసీ ప్రతినిధులకు సీఎం సూచించారు. యూఏఈ –ఏపీ పారిశ్రామిక బంధం ధృఢంగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ దేశాలకు చెందిన వివిధ సంస్థలు ముందుకు వచ్చిన నేపథ్యంలో ఏపీలో ఉన్న అవకాశాలను ఆయా దేశాల్లోని కంపెనీలకు వివరించాలని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో సీఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని... యూఏఈలోని వివిధ సంస్థలను ఆ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని దుబాయిలోని భారత ఎంబసీ ప్రతినిధులకు సీఎం తెలిపారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో చాలా మార్పులు వచ్చాయని.. భారత్ ను పెద్ద ఎత్తున ఆయన ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరగడానికి ప్రధాని చేస్తున్న కృషే కారణమని ముఖ్యమంత్రి తెలిపారు.

**విద్య వైద్య రంగాల్లో యూఏఈ ఆసక్తి..** ట్రేడ్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత్ దేశానికి యూఏఈ భాగస్వామిగా ఉందని దుబాయ్‌లోని కాన్సులేట్ జనరల్ సతీష్ కుమార్ శివన్ వివరించారు. ఇరుదేశాల పరస్పర పెట్టుబడులతో బంధం మరింత బలపడిందని సీఎంకు వివరించారు. మూడేళ్లలో 50 శాతం మేర ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం యూఏఈ టెక్నాలజీ రంగంపై ఎక్కువగా వ్యయం చేస్తోందని భారత్ నుంచి వచ్చే నిపుణులకు భారీ ఎత్తున అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. ప్రస్తుతం యూఏఈ నాన్ ఆయిల్ ఎకానమీ వైపుగా దృష్టి పెట్టిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని సీఎంకు సతీష్ కుమార్ శివన్ తెలిపారు. మరోవైపు యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టుబడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాధ్ తెలిపారు. భారత్ లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాధ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సీఎంకు సాదర స్వాగతం..** దుబాయ్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. యూఏఈలో తెలుగువాళ్లు ఉన్నారని...వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. దుబాయ్ లో తన పర్యటన చివరి రోజున తెలుగు డయాస్పోరా కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి దుబాయ్ కు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక తెలుగు ప్రజలు విమానాశ్రయానికి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. దుబాయిలో ఉన్న తెలుగు వారు.. ప్రత్యేకించి మహిళలు తెలుగు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం తెలియచేశారు. తనకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని సీఎం అప్యాయంగా పలకరించారు.

# రెండేళ్లలో ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి

- పనుల వేగవంతానికి వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ
- రానున్న వందేళ్ల అవసరాలకు తగినట్లు వసతుల కల్పన
- పనుల తీరుపై తరచూ క్షేత్ర స్థాయిలో తనిఖీ
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు.

**ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు..** ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం సూచించారు... హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిర్మాణాలపై 24x7 ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని సీఎం సూచించారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు వికాస్‌రాజ్, క్రిస్టియానా జోంగ్తూ, ఇలంబర్తి, ముషారఫ్ అలీ ఫరూఖీ, హరిచందన తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్‌జిజిఓ ప్రధాన లక్ష్యం..

- ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటం..
- డిఏ జీవో సవరణ, హెల్త్ కార్డులపై ముఖ్యమంత్రి స్పందన హర్షణీయం..
- ఎన్జీవో నేత ఎ. విద్యాసాగర్.



**విజయవాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఉద్యోగుల హక్కుల సాదనే ఏపి ఎన్‌జిజివో సంఘం ప్రధాన లక్ష్యమని, ఉద్యోగ డిమాండ్ల పరిష్కారంలో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని, డిఏ మంజూరు జివో సవరణ,హెల్త్ కార్డుల అమలు వంటి విషయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు స్పందన తీరు హర్షణీయమని ఎన్‌జివో నేత ఎ. విద్యాసాగర్ తెలిపారు. ఏపిఎన్‌జిజివో అసోసియేషన్ఎ ఎన్టీఆర్ జిల్లా మరియు క్యాపిటల్ సిటీ ఆఫీస్ బ్యారేర్ సమావేశం బుధవారం గాంధీనగర్‌లోని ఎపి ఎన్‌జివో హోమ్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏపి.ఎన్‌జిజివో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చి ఒక విడత కరువు భత్యం మంజూరు చేయడంజరిగిందని, దీనితో పాటు 60 రోజుల్లో హెల్త్ కార్డు సేవలను ఉద్యోగులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా హెల్త్ కార్డులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడానికి సాధ్య సాధ్యాలను పరిశీలిస్తామని ప్రకటించడం హెల్త్ కార్డుల అమలుపై ఉన్న సమస్యలు పరిష్కారానికి దోహదపడుతాయని అన్నారు. డిఏ మంజూరుకు సంబంధించిన జీవో విడుదలలో ఏర్పడిన ఇబ్బందులు, గందరగోళాన్ని ఉద్యోగుల మనోభావాలను ముఖ్యమంత్రి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి తక్షణమే జివోను సవరించాలని ఏపి ఎన్‌జిజిఓ అసోషియేషన్ చేసిన విజ్ఞప్తి స్పందించి రాష్ట్ర ప్రభుత్వం జీవో 62, 63 విడుదల చేయడం పట్ల ఉద్యోగుల పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఏ. విద్యాసాగర్ తెలిపారు. సవరించిన ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగులు, సిపిఎస్ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఒకే షెడ్యూలు లో మూడు విడతలుగా డీఎ బకాయిలు విడుదల చేయటం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు స్వాంతన కలిగించిన్నట్లైయిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. 2018 జూల్కెలో మూడు డిఏ అరియర్స్ బిల్లు, 2019 జనవరిలో మూడు డిఏ అరియర్స్ బిల్లులు ట్రెజరీకి సమర్పించిన ఇంతవరకు చెల్లింపులు లేవని 2019 జూల్కెలో డిఏ అరియర్స్ బిల్లులు సమర్పించే అవకాశం ఇవ్వలేదన్నారు. 2020 నుండి 2023 వరకు డిఏ అరియర్స్ బిల్లులు అనగా 11 డిఏ అరియర్స్ బిల్లులు పెండిరగ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దయనీయ పరిస్థితి కల్పించిందన్నారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఉద్యోగులకు తల్లి లాంటిదని, గత 74 సంవత్సరాలుగా ఉద్యోగులకు సేవలు అందిస్తున్న ఏపీ ఎన్జీవో సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి మరింత చురుకైన పాత్ర పోషించడానికి నాయకులందరు కృషి చేయాలని కోరారు. సభ్యత్వమనేది ఉద్యోగికి సంఘానికి మధ్య వారధి లాంటిదని నాయకత్వానికి దానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ మాట్లాడుతూ పిఆర్సి కమిటీ, బకాయిల చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు నాషనల్ ఇంక్రిమెంట్స్, 60 నుంచి 62 సంవత్సరాల ప్రభుత్వ రంగ సంస్థల గురుకుల పాఠశాలల పదవీ విరమణ పెంపు వంటి డిమాండ్లను సాధించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం పూర్తి స్థాయిలో ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. డిఏ మంజూరుకు డిఏ సవరణలో సహకరించిన ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ పీయూష్ కుమార్, ఉత్తర్వులు విడుదల చేసిన యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం చెల్లింపులు చేయాలని కోరుతున్నామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు సంబంధించి పి ఆర్ సి కమీషనర్ నియామకంతో పాటు ఇతర అంశాల్లో ఏపి ఎన్‌జిజివో అసోసియేషన్ రాజీలేని ధోరణి నీ అవలంబిస్తుందని తెలిపారు. సమావేశంలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.ఎస్.ఎన్. రెడ్డి, సహా అధ్యక్షులు వేమూరి ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్, కోశాధికారి బి. సతీష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు వి. నాగర్జున, ఎం. రాజుబాబు, జి. రామకృష్ణ, సిహెచ్ దిలీప్, డి. విశ్వనాథ్, కె. శివలీల, నగర అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఎస్‌కె నజీరుద్దీన్, సిహెచ్ మధుసుదన్‌రావు, ఎస్‌కె.ఖాశింసాహెబ్, కె.ఆర్ఎస్ గణేష్, కె. శ్రీనివాసరావు, బి. విజయశ్రీ, కె. శివశంకర్, ఎ రాంబాబు ఇసి మెంబర్లు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగింది

- రాష్ట్రంలో 75 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలు సంతృప్తి స్థాయిలో ఉన్నారు
- ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహించిన సర్వేలో వెల్లడి
- రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి, అక్టోబరు 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలపై రాష్ట్ర ప్రజల్లో 75 శాతం మందికి పైగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైనట్లు రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల నాడి, ప్రభుత్వ సేవలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఎప్పటికప్పుడు సర్వే నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. మిగిలన 25 శాతం అసంతృప్తికి కారణాలు తెలుసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టనున్నామని, నూటికి నూరు శాతం కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్షలో ప్రజల సంతృప్త స్థాయి 75 శాతంకు పైగా ఉండటం తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారన్నారు. అయితే నూటికి నూరు శాతం సంతృప్త స్థాయి చేరేవరకు కృషి చేయాలని ఆయా శాఖాధిపతులను ఆదేశించారని మంత్రి తెలిపారు. ప్రజల అసంతృప్తికి కారణాలు తెలుసుకుని పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించడం జరిగిందన్నారు. మిగిలిన అసంతృప్తికి కారణాలు అధికారుల వైఫల్యమా, ప్రజా ప్రతినిధుల వైపల్యమా తెలుసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారని మంత్రి పార్థసారథి తెలిపారు. విద్యుత్ వినియోగంలో లో ఓల్టేజీ, విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు. సబ్ స్టేషన్ ఒక యూనిట్ గా తీసుకుని సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తున్నదని, ప్రభుత్వం ఏర్పడి కేవలం ఏడాదిన్నర కాలంలోనే 34 క్యాబినెట్ సమావేశాలు, 26 ఎస్.ఐ.పి.బి. సమావేశాలను నిర్వహించి రాష్ట్రంలో బారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టే అంశాలపై లు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. దాదాపు రూ.7.65 కోట్ల పైబడి పెట్టుబడులు రాష్ట్రానికి రావడం జరిగిందని, తద్వారా 182 ప్రాజక్టుల్లో 7.21 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ధ్యేయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుచున్నదన్నారు. ఉచిత ఇసుక పాలసీ వల్ల ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం రాకపోయినా త్యాగం చేసి మరీ ఉచిత ఇసుక అందిస్తున్నామన్నారు. అలాగే హౌసింగ్ లో ఏ విషయంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారో తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందని, హౌసింగ్ బిల్లులు త్వరలోనే చెల్లించనున్నామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ లో భాగంగా 741 సర్వీస్ లు అందుబాటులోకి మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, కాని ప్రజలు ఆశించినంత స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం లేదని సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షలో గుర్తించారన్నారు. ఈ సేవలను యూజర్ ఫ్రెండ్లీగా రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అవేర్ సాఫ్ట్ వేర్ ద్వారా 42 సర్వీసులు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 27 సర్వీసులు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యాంగా వేసవిలో వేడి గాలులు, వర్షాకాలంలో పిడుగులు పడే ప్రాంతాలు, భారీ వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేసే మెసేజ్ లు ప్రజలకు చేరవేయడంలో ముందున్నామన్నారు. తుఫాన్ ప్రభావంకు గురయ్యే ప్రాంతాలను సైతం ఖచ్చితత్వంతో కూడిన సమాచారం అందిస్తున్నామన్నారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రజలకు ఆ సేవలు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. డ్రోన్ పాలసీ రూపొందించిన తర్వాత రాష్ట్రంలో 2,10,047 గంటలకు పైగా డ్రోన్లను వినియోగించడం జరిగిందన్నారు. డ్రోన్ల ద్వారా పురుగు మందులు పిచికారి చేయడం వలన ఎంత మేర ప్రయోజనం చేకూరిందన్న అంశంపై గణన జరుగుతుం దన్నారు. డ్రోన్ల వినియోగం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కర్నూల్ లో తయారైన డ్రోన్లు ఆపరేషన్ సిందూర్ లో వినియోగించామని, వాటి పని తీరు భేష్ అని సాక్షాత్తు ప్రధాని మోదీ మెచ్చుకున్న విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు. పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్బన్ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని, మరిన్ని దరఖాస్తులు వస్తే ఇంకా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ఈడుపుగల్లు గ్రామ కాపరస్తులు దొడ్డపనేని వెంకట కృష్ణారావు గారి భార్య దొడ్డపనేని మాధవి దేవి. అను నేను కంకిపాడు మండలం, ఈడుపుగల్లు గ్రామ డోర్ నెం.2-41,రు నందు నివసించుచున్నాను. నేను ది.21-10-2025 తేదీన మధ్యాహ్నం12గం, లు సమయంలో ఒరిజినల్ దస్తావేజులు ఉన్న కవరు తీసుకొని ఈడుపుగల్లు గ్రామం నుంచి కుందేరు గ్రామానికి ఆటోలో వెళుతుండగా మిస్ అయ్యాయి. ఇంటి వద్దకు వచ్చి చూడగా దస్తావేజులు కవర్ కనబడటం లేదు. గ్రామ సర్వే నంబర్ 158/2బి.రు గల దస్తావేజు నెం.1007/1989రు, మరియు 1293/1988రు.లు గల దస్తావేజు కవరు ఎవరికైనా దొరికిన యెడల ఈ ఫోన్ నెంబర్.8500555044 కు సంప్రదించి అందచేయగలరని మనవి చేయుచున్నాను.

ఇట్లు : **దొడ్డపనేని మాధవి దేవి**

**ఈడుపుగల్లు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా.**

# దూసుకువస్తున్న వాయుగుండం..

## –ఈ జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్..

**విశాఖపట్నం,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది.. మరికొన్ని గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది.. రాగల 12 గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి.. దక్షిణాంధ్ర సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు అలర్ట్ జారీ చేసింది. ఏపీలో 14 జిల్లాలకు ఫ్లాష్‌ఫ్లడ్ అలర్ట్ జారీ చేయడంతోపాటు.. ప్రజలు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, అనంతపురం, సత్యసాయి, కర్నూలు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు ఫ్లాష్‌ఫ్లడ్ అలర్ట్ జారీచేసింది.. ఆకస్మిక వదరలు వచ్చే అవకాశం ఉండటంతో.. అధికారులు సైతం అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. వాయుగుండం నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో 20 సెం.మీ కంటే అధిక వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నిజాంపట్నం పోర్టులో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. ఏపీకి వారం రోజులపాటు వర్ష సూచన చేసిన వాతావరణ శాఖ.. దక్షిణకోస్తా, రాయలసీమకు భారీ నుంచి అతిభారీ అత్యంత భారీవర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

# కాలనీలలోని డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

**ప్రజల విజ్ఞప్తి మేరకు అభివృద్ధి కార్యక్రమాలపై జలమండలి అధికారులతో కలిసి మాధవ హిల్స్ కాలనీలో ఎమ్మెల్యే గాంధీ పర్యటన**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 22 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీ లో గల పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో కలిసి కాలనీ లో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మాధవ హిల్స్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని,మాధవ హిల్స్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని,డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని,మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ ఆదేశించారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.











దీపావళి సదర్ మహోత్సవంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన మార్కాపురం నాయకులు పి.ఎల్. పి.యాదవ్, గుమ్మా గంగరాజు యాదవ్ తదితర ప్రముఖులు **వార్తా ప్రభ, హైదరాబాద్**



ఎన్నికల ప్రచారంలో ఉన్న తమ అభిమాన నాయకుడు చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కు శుభాకాంక్షలు తెలియచేస్తున్న మార్కాపురం ప్రముఖులు పి ఎల్ పి యాదవ్, గుమ్మా గంగరాజు యాదవ్ తదితర నాయకులు **వార్తా ప్రభ, జూబ్లీహిల్స్**

# రక్తదానం.... ప్రాణదానం!!

- సమాజాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి
- పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా యువతకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ఒకటవ పట్టణం పోలీస్ స్టేషన్లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదానం శిబిరానికి సిపి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ...... సమాజాబివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐలు, ఎస్సైలు, స్వచ్ఛంద సేవకులు, రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ తదితరులు పాల్గొన్నారు.

# అగర్వాల్ సమాజ్ కేంద్ర కార్యాలయంలో దీపావళి పూజలు





**హైదరాబాద్ :అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని అబిడ్స్ లో ఉన్న అగర్వాల్ సమాజ్ కేంద్ర కార్యాలయంలో దీపావళి పూజ నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ పూజల్లో అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశాన్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సీమా జైన్, ఖజానాదారు అచల్ గుప్తా, ముకుంద్‌లాల్ అగర్వాల్, సురేష్ అగర్వాల్, కె.పీ. అగ్రవాల్, సంతోష్ టాంటియా, అశోక్ ఆర్. దాణీ, బిక్కీ సారాఫ్, రాజేంద్ర అగర్వాల్, రాకేశ్ అగర్వాల్, నరేష్ బన్సల్, సంతోష్ అగర్వాల్, దీపా అగర్వాల్, సుమన్ అగర్వాల్, కార్యాలయ నిర్వాహకుడు పవన్ దోకానియా, శీతల్ అగర్వాల్ , రాజు, శివ, రఘు తదితరులు హాజరయ్యారు.

# సదర్ సాంస్కృతిక మహోత్సవం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 22 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి విలేజ్ హనుమాన్ టెంపుల్,లింగంపల్లి దర్గా,గంగారాం,రాయదుర్గం,మాదాపూర్ మరియు పలు సదర్ ఉత్సవాలల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం అభిషేక్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా సదర్ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. సదర్ లో డాన్స్ స్టెప్పులు వేసి ఉత్సాహపరిచిన కార్పొరేటర్. ఉత్సవాల్లో దున్నపోతులు చేసిన విన్యాసాలు అలరించాయి. ఈ సందర్బంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... సదర్ పండుగ యాదవులచే ఘనంగా నిర్వహించబడే ఒక సాంస్కృతిక ఉత్సవమని,దీనిని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అన్నారు. యాదవ సమాజం సదర్ పండుగను తమ పాడి పశువుల పట్ల భక్తి,వాటిపై ఆధారపడిన తమ జీవన విధానానికి ప్రతీకగా జరుపుకుంటారని వివరించారు. యాదవ సమాజానికి జీవనోపాధిగా ఉన్న పశువుల పట్ల వారి భక్తిని,గౌరవాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్,నరేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సాయి,కిరణ్ యాదవ్,సైదులు యాదవ్,సాయి,మల్లేష్ యాదవ్,ఆయా సదర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయ స్థల సేకరణ ప్రక్రియ పూర్తిచేయండి

- ఇండస్ట్రియల్ పార్కు, స్టేడియంకు స్థలం కేటాయించాలి
- కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ప్రారంభించేందుకు చొరవ తీసుకోండి
- వేర్ హౌస్ గోడౌన్లు, ఆటో నగర్ నిర్మాణాలకు సహరించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- కలెక్టరుతో ఎమ్మెల్యే భేటీ..పలుఅంశాలపై సుదీర్ఘ చర్చ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో వున్నా విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి స్థలసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టరును కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తో మంగళవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో కూనంనేని భేటీ అయ్యారు, నియోజకవర్గానికి, జిల్లాకు సంబందించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు, క్రీడా స్టేడియం నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు లభించాయని, స్థలం సమస్య తలెత్తకుండా చొరవతీసుకోవాలని కలెక్టరును కోరినట్లు కూనంనేని తెలిపారు. వీటి నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించి కేటాయించాలని, అదేవిధంగా వేర్ హౌస్ కార్పొరేషన్ గొడౌన్ల నిర్మాణంకోసం 10 ఎకరాల స్థలం మంజూరు చేయాలనీ, ఆటో నగర్ కోసం అందుబాటులో ఉన్న ఖాళీస్థలాలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ప్రారంభించేందుకు చొరవతీసుకోవాలని కోరినట్లు తెలిపారు. స్థల కేటయింపులకు సంబందించిన జిల్లా కలెక్టరుకు లేఖలు అందించడం జరిగిందని, ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు లేఖలు అందించి వత్తిడి తెస్తున్నట్లు కూనంనేని తెలిపారు. విమానాశ్రయం, ఆటో నగర్, ఇండస్ట్రియల్ పార్క్, స్పోర్ట్స్ స్టేడియం, కేంద్రీయ విద్యాలయం, వేర్ హౌస్ గోడౌన్ల నూతన భవనాలతో కొత్తగూడెం నియోజకవర్గం, అదేవిధంగా ఈ జిల్లా మహానగరాల సరసకు చేరుకుంటుందని కూనంనేని తెలిపారు. వాటి నిర్మాణాలు పూర్తిచేసేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు.

# నేడే ఛలో "రాజ్ భవన్"ముట్టడి..!



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మద్దతుతో, బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు నేడు చలో 'రాజ్ భవన్' ముట్టడి బీసీ పొలిటికల్ జేఏసీ డిమాండ్స్ , తెలంగాణ రాష్ట్రంలో విద్య ,ఉద్యోగ ,స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలని. బీసీ బిల్లును ఆమోదించకపోతే గవర్నర్ రాజీనామా చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో తెలిపారు. ఈ సందర్భంగా చలో 'రాజ్ భవన్' ముట్టడి నీ అన్ని బీసీ కులాల జేఏసీ మద్దతు తెలిపి జయప్రదం చేయవలసిందిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొన్నం ఉపేందర్ నాయుడు అన్నారు

# హైదరాబాద్

## జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు...



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, సంక్షేమ సంఘాల సభ్యులు బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....అందరి ఆశీస్సులు, అభిమానం తనపై ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, ప్రజాసేవకే అంకితమవుతూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

## సదర్ సమ్మేళనానికి ఆహ్వానం......



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22, )వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన రంగారెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించనున్న సదర్ సమ్మేళనానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని ఆహ్వానిస్తూ బుధవారం సంఘ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నిర్వాహకులు బాల్ రాజ్, రవి, నాయకులు వెంకటేష్, సల్లావుద్దీన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జెన్కో, ట్రాన్స్కో లో 6 నెలలపాటు సమ్మె నిషేధం

**హైదరాబాద్ ,అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణలోని విద్యుత్ పంపిణీ సంస్థలు మరో కీలక నిర్ణయం తీసుకున్నాయి. రాష్ట్ర పవర్ కార్పొరేషన్లలో రానున్న 6 నెలలపాటు సమ్మెలను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్ కో లోని మూడు డిస్ట్రిబ్యూషన్ సంస్థల్లో, జెన్కో లో విద్యుత్ ఉద్యోగులు ఎలాంటి సమ్మెకు దిగరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా ఈ ఉత్తర్వులు నవంబర్ 10 నుంచి అమల్లోకి రానున్నాయని తెలిపింది. అయితే ఇంతకముందు మే 10 నుంచి నవంబర్ 9 వరకు పవర్ కార్పొరేషన్లలో సమ్మెలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా.. తాజాగా వాటిని మరో 6 నెలలు పొడిగించింది రాష్ట్ర ప్రభుత్వం. ఉత్తర్వులను అతిక్రమించిన విద్యుత్ ఉద్యోగులపై, ఆయా ఉదయిగా సంఘాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది.

## శ్రీలంకలో 'గ్లోబల్ ఎకనామిక్ అండ్ టెక్నాలజీ సదస్సు'

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆహ్వానం**



**హైదరాబాద్, అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ మాజీ ఐటీశాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు మరో అరుదైన గౌరవం దక్కింది. శ్రీలంక కొలంబోలో జరగబోయే ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎకనామిక్ అండ్ టెక్నాలజీ సమ్మిట్ 2025' సదస్సులో ఆయనకు కీలకోపన్యాసం చేసేందుకు ఆహ్వానం అందింది. ఈ సదస్సు నవంబర్ 10 నుంచి 12 వరకు కొలంబోలోని 'ది కింగ్స్‌బరీ హోటల్'లో జరుగనున్నది. శ్రీలంక సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తరఫున, జీఈటీఎస్ శ్రీలంక డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఏయూఎల్ఏ హిల్మీ కేటీఆర్‌కు ఆహ్వానాన్ని పంపారు. ఇన్నోవేషన్, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై చర్చించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న విధాన రూపకర్తలు, పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నాయకులను ఈ సదస్సు ఒకే వేదికపైకి తీసుకురానుంది. డాక్టర్ హిల్మీ తన లేఖలో ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి రంగాల్లో తెలంగాణను భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన కేంద్రంగా తీర్చిదిద్దడంలో కేటీఆర్ నాయకత్వాన్ని, పాత్రనును కొనియాడారు. పెద్ద ఎత్తున పారిశ్రామిక, సాంకేతిక కార్యక్రమాలను ఆయన నడిపించిన విధానం, అనేక వర్ధమాన ఆర్థిక వ్యవస్థలకు ఒక ఆదర్శంగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కేటీఆర్ సదస్సులో పాల్గొనడం వల్ల దక్షిణ ఆసియాలోని విధాన రూపకర్తలు, పారిశ్రామికవేత్తలు స్ఫూర్తి పొందుతారని సమ్మిట్ కార్యదర్శి తెలిపారు. అలాగే, సాంకేతిక, ఆర్థిక వృద్ధిలో భారతదేశం %-% శ్రీలంక సహకారాన్ని బలోపేతం చేయడానికి ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సదస్సుకు వివిధ దేశాల నుంచి మంత్రులు, పెట్టుబడిదారులు, స్టార్టప్ నాయకులు, ఆవిష్కర్తలు హాజరవుతారని, సుస్థిరమైన, సాంకేతికత ఆధారిత ఆర్థిక వ్యవస్థలను నిర్మించడంపై దృష్టి సారిస్తారని వివరించారు.

# ఎడిటోరియల్

బిహార్ ఎన్నికల్లో కొత్త వింత.. ఇక కూటమి ఎందుకు..?

బిహార్.. ఈ పేరు వినగానే రాజకీయ చర్చలు మిన్నంటుతాయి. ఈ సారి బిహార్ ఎన్నికలు చాలా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మొదట ఓట్ చోరీతో మొదలైన ప్రతిపక్ష యుద్ధం పెద్దగా విజయం సాధించకుండానే ముగిసిపోయింది. కూటమిలో ఉన్న పార్టీల నుంచి ఒక్కో స్థానంలో ఇద్దరిద్దరు చొప్పున బరిలో నిలుస్తున్నారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన ఆర్జేడీ కూటమితో సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తోంది. ఎన్నికల వేదికపై రాజకీయ నాటకం కొత్త మలుపు తిరిగింది. ప్రజల ముందు 'ఐక్యత' పాట పాడుతున్న ఇండియా కూటమి లోపల మాత్రం కుర్చీల మధ్య ఫీట్లు చేస్తుంది. సీట్ల సర్దుబాటు అంటే ఇక్కడ రాజకీయ చర్చ కాదు.. అది ఒక అల్జీబ్రా సమీకరణం. ఇప్పుడు ఆ సమీకరణంలో మారిపోయే విలువల వల్లే కూటమి సూత్రం గణిత రీత్యా కాకుండా.. రాజకీయ రీత్యా కష్టతరంగా మారింది. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గరపడుతున్న కొద్దీ మహా గఠ్‌బంధన్ అంటే 'మహా గజిబిజి'గా మారిపోతోంది. కూటమి పేరు పెద్దదే.. కానీ లోపల మాత్రం ఎవరిని నమ్మాలో నమ్మద్దో తెలియని పరిస్థితి. కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్ష పార్టీలు ఈ ముగ్గురు భాగస్వాములు 'ఒకే వేదిక' మీద ఉన్నా, 'ఒకే అభ్యర్థి' విషయంలో వేర్వేరు సీట్లు లెక్కపెడుతున్నారు. ఫలితంగా, బిహార్‌లో 8 స్థానాల్లో ఇండియా కూటమి అభ్యర్థులే పరస్పరం పోటీ పడే పరిస్థితి! సొంత వారితోనే పోటీ.. ఒకప్పుడు ఈ కూటమి 'మోడీని ఓడించాలి' అని సపథం చేసింది. కానీ ఇప్పుడు 'మోడీ' పేరు పక్కనపెట్టి 'మై సీట్ ఇజ్ మైన్' అని యుద్ధం మొదలుపెట్టింది. ఆర్జేడీ నేత మృత్యుంజయ్ తివారీ చెప్పిన మాటలలోనూ ఆ స్వభావం స్పష్టంగా కన్పిస్తోంది. 'మేమే పెద్ద పార్టీ, మాకు ఎక్కువ సీట్లు కావాలి.' అది నిజమే కావచ్చు. కానీ పెద్ద అనేది సీట్ల సంఖ్యలో కాదు.. సహకార ధోరణిలో ఉండాలన్న విషయాన్ని నాయకులు ఎప్పుడో మరచిపోయారు. ఇక కాంగ్రెస్ వైపు చూద్దాం. అసిత్ తివారీ 'మేము సంకీర్ణ ధర్మం పాటిస్తాం' అంటున్నారు. కానీ అదే ధర్మం ప్రకారం ముందు ప్రకటించిన సీట్లపై పోటీ నుంచి ఎందుకు వెనక్కి తగ్గలేకపోతున్నారు? అనేది చెప్పడం లేదు. 'మేమే మొదట ప్రకటించాం' అని చెబుతున్నారు. వినడానికి బాగానే ఉన్నా, అది పిల్లల ఆటలాగా మారింది. 'ముందు నేను చెప్పా, కాబట్టి అది నాదే!' అన్నట్టుగా వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇప్పుడు ఈ కూటమిలోని భాగస్వామ్యాలు 'సమాన హక్కులు' కాదు, 'సమాన గొడవలు'గా మారాయి. ఎవరికి ఎక్కువ సీట్లు వస్తాయి, ఎవరికి ప్రధానమంత్రి ఫోటో వెనుక ఉండే స్థానం వస్తుంది. ఇవే చర్చల కేంద్రం. ప్రజల సమస్యలు? అభివృద్ధి? అవన్నీ కూటమి ప్రకటనలో మచ్చుకైనా కనిపించడం లేదు. వామపక్ష పార్టీల స్థితి మరింత విచిత్రం. వారు 'సిద్ధాంతాలు' అమ్ముతారు. కానీ 'సీట్లు' కొంటారు. 'మేము వామపక్షం, మాకు ధర్మం ఉంది' అంటూనే వారు అదే ధర్మాన్ని ఉల్లంఘిస్తూ అభ్యర్థులను ప్రకటించారు.

## దేవస్థానం ఈవో ఛాంబర్లో ఆలయ చైర్మన్, ఈవో ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ పనులపై సమీక్ష



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భక్తుల సౌకర్యార్థం అన్ని ప్రధాన పనులు త్వరగా పూర్తి కావాలని, భవాని దీక్షలు సమయానికి ఏ మేరకు అందుబాటులో ఉంటాయో ఇంజినీరింగ్ అధికారులు చెప్పాలని ఆలయట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధా కృష్ణ (గాంధీ) కోరారు.కొత్త అన్న ప్రసాదం భవనం పనులు పూర్తి చేయడం, లడ్డు పోటు నిర్మాణం పూర్తి, క్యూ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి గురించి ఇంజినీర్లతో, అనంతరం నిర్మాణ కాంట్రాక్టర్స్ తో మాట్లాడి, ఎన్నిరోజుల్లో పూర్తి అవుతాయో లిఖిత పూర్వకంగా తెలపాలని, దేవదాయ కమిషనర్ ప్రతి రోజు ఈ పనులు పై నివేదిక అడుగుతున్నారని ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.భక్తులకు ఉపయోగపడే ప్రతీ పనిని త్వరగా చేయాలని, భక్తుల సంఖ్య పెరిగిన రీత్యా సదుపాయాల కల్పన మెరుగ్గా ఉండాలని చైర్మన్, ఈవో పేర్కొన్నారు.త్వరలో దేవాదాయ మంత్రి, సెక్రటరీ, కమిషనర్ వార్లు నిర్వహించే సమీక్ష కు సిద్ధం కావాలని, అన్ని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కోటేశ్వరరావు, రాంబాబు, అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ వెంకట రెడ్డి, సుధారాణి, చంద్రశేఖర్, రమేష్ బాబు, శ్రీనివాస్, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొడాలి నాని జన్మదిన వేడుకలు...



**గుడ్లవల్లేరు:అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) జన్మదిన వేడుకలను కౌతవరంలోని కేడీసీసీ జిల్లా మాజీ డైరెక్టర్ పడమటి సుజాత, నాంచారయ్య దంపతుల నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కొడాలి నాని బర్త్ డే కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువత మండల అధ్యక్షుడు గుదే రవి, పార్టీ నాయకులు మద్దాల వెంకటేశ్వరరావు, పడమటి బుద్ధు, చిట్టిబొమ్మ బలరామ్, భాషీ, సలాం, రోశయ్య, సురేష్, శ్రీకాంత్, పడమటి జగదీష్, రాజేష్, పడమటి అశోక్, బాలయ్య, పడమటి బాలకష్ణ, రంగారావు, డేవిడ్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# అగర్వాల్ సమాజ్ కేంద్ర కార్యాలయంలో దీపావళి పూజలు





**హైదరాబాద్ :అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని అబిడ్స్ లో ఉన్న అగర్వాల్ సమాజ్ కేంద్ర కార్యాలయంలో దీపావళి పూజ నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ పూజల్లో అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశాన్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సీమా జైన్, ఖజానాదారు అచల్ గుప్తా, ముకుంద్‌లాల్ అగర్వాల్, సురేష్ అగర్వాల్, కె.పీ. అగ్రవాల్, సంతోష్ టాంటియా, అశోక్ ఆర్. దాణీ, బిక్కీ సారాఫ్, రాజేంద్ర అగర్వాల్, రాకేశ్ అగర్వాల్, నరేష్ బన్సల్, సంతోష్ అగర్వాల్, దీపా అగర్వాల్, సుమన్ అగర్వాల్, కార్యాలయ నిర్వాహకుడు పవన్ దోకానియా, శీతల్ అగర్వాల్ , రాజు, శివ, రఘు తదితరులు హాజరయ్యారు.

# స్కూల్ గేమ్స్ అండర్ - 19 బాలికల ఫ్రీస్టైల్ కుస్తీ చాంపియన్ చిత్తూరు బాలికలు కైవశం

రెండు మూడు స్థానాలలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఏపీఎస్‌జీఎఫ్), సమగ్ర శిక్ష (ఎస్ఎస్), ఎన్టీఆర్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నున్నలోని అశోక ఫంక్షన్ హాల్‌లో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహిస్తున్న మూడు రోజుల 69వ స్కూల్ గేమ్స్ అండర్ - 19 అంతర్ జిల్లాల కుస్తీ పోటీలలో చిత్తూరు జిల్లా బాలికల జట్టు అండర్ - 19 బాలికల ఫ్రీస్టైల్ ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. మూడు బంగారు, రెండు రజత, ఒక కాంస్య పతకంతో చిత్తూరు జిల్లా జట్టు 22 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించగా, 17 పాయింట్లతో తూర్పు గోదావరి రెండోస్థానంలో, పశ్చిమ గోదావరి మూడోస్థానంలో నిలిచాయి. బాలుర, బాలికల విభాగాలలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు ఉమ్మడి 13 జిల్లాల నుంచి మొత్తం 350 మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు హాజరయ్యారు. ఉత్సాహభరితంగా సాగుతున్న పోటీలలో బుధవారం బాలికల విభాగం పోటీలు ముగిశాయి. దీంతో వ్యక్తిగత బంగారు, రజత, కాంస్య పతకాలతోపాటు ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీని నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిభావంతులైన రెజ్లర్లకు ఆతిథ్యం ఇవ్వడం ఎంతో గర్వకారణమన్నారు. తమ జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా రాణించడానికి ప్రోత్సహిస్తుందని, జాతీయ స్థాయిలో పతక విజేతలు ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో సీట్లు పొందడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవి ప్రసాద్, టోర్నమెంట్ పరిశీలకుడు చిటికిన రమేష్, ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జీ. భూషణం, ఆర్గనైజింగ్ సెక్రటరీ టీ శ్రీ లత , పోటీల సాంకేతిక అధికారి పి ఆనంద్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు టీ విజయ వర్మ, ఎస్ రమేష్, ఎంవి సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

- ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ' వినతి
- ప్రభుత్వానికి విన్నవిస్తూ సొసైటీ అత్యవసర సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22:(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టిడిపి ప్రభుత్వం 2019లో జారీ చేసిన జీ.వో.ఆర్.టి నెం.377ను అనుసరించి విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పాత్రికేయులకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ పర్యవేక్షణలో గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని 'ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ' విజ్ఞప్తి చేసింది. విజయవాడలోని బాలోత్సవ్ భవన్ లో బుధవారం ఉదయం జరిగిన సొసైటీ అత్యవసర సర్వసభ్య సమావేశం ఈమేరకు ప్రభుత్వానికి విన్నవిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం విషయంలో సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం, తమ దీర్ఘకాల సమస్యనూ పరిష్కరించాలని సమావేశం అభ్యర్థించింది. 18 సంవత్సరాల క్రితం 150 మంది సభ్యులతో ఏర్పాటయిన 'ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ'కి 2008లో విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామ రెవెన్యూ పరిధిలో నాటి ప్రభుత్వం జీ.వో.ఎం.ఎస్ నెం.480 ద్వారా 3.45 ఎకరాలు కేటాయించిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. దురదృష్టవశాత్తూ వివిధ కారణాలతో సుమారు 10 మందికి పైగా సొసైటీ సభ్యులు కాలంచేయటం, మరికొందరు ఉద్యోగ విరమణ చేసిన విషయాన్నీ ప్రస్తావించింది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సారథ్యాన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దరిమిలా తన నియోజకవర్గ పరిధిలోని ఈ సమస్యను ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గత రెండు శాసనసభ సమావేశాల్లోనూ ప్రభుత్వ దృష్టికి తెచ్చి, పరిష్కరించాల్సిందిగా విన్నవించటం పట్ల సమావేశం కృతజ్ఞతలు ప్రకటించింది. అదే సందర్భంలో సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యాన ఇళ్లు నిర్మిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన సమాచార - పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ధన్యవాదాలు తెలిపింది. పాత్రికేయుల సొంతింటి కలను నిజం చేయడంలో తోడ్పడాలని కోరుతూ ఇటీవలి కాలంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసిన సందర్భంలో ఆయన సానుభూతితో సానుకూలంగా స్పందించడంపై సమావేశం హర్షం వ్యక్తపర్చింది. రాష్ట్రంలో గృహ నిర్మాణాలపై త్వరలో జరగనున్న మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో ఈ విషయంపైనా చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకోవడం ద్వారా సొసైటీ ఏకగ్రీవ తీర్మానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. ఏళ్ల తరబడి కాలయాపన జరుగుతూ వస్తున్న ఈ సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం భవన సముదాయం నిర్మించడం ద్వారా 150 కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చితే.. మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఇదో మోడల్ కాలనీగా, ఆదర్శ కార్యాచరణగా చరిత్రలో నిలిచిపోతుందని 'ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ' అత్యవసర సర్వసభ్య సమావేశం అభిప్రాయపడింది. అధ్యక్షుడు సి.సతీష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఇఒ ఎస్.వెంకట్రావు, డైరెక్టర్లు కోటేశ్వరరావు, శ్రీనివాస్, స్వాతి, వై.శ్రీనివాస్, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అండర్ - 19 అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీల నిర్వహణ భేష్

- పాఠశాలల క్రీడా సమాఖ్య పరిశీలకుడు రమేష్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) అండర్ - 19 బాలుర, బాలికల అంతర్ జిల్లాల కుస్తీ పోటీల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పరిశీలకుడు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ చిటికిన రమేష్ సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు రోజులుగా పోటీల నిర్వహణతోపాటు క్రీడాకారులకు కల్పిస్తున్న వసతి, భోజన సౌకర్యాలను ఆయన పరిశీలించారు. అంతేగాకుండా బుధవారం మధ్యాహ్న సమయంలో క్రీడాకారులను కలసి వసతి, భోజన ఏర్పాట్లు, పోటీల నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత మూడేళ్లగా నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల రెజ్లింగ్ పోటీలను సమర్థంగా నిర్వహిస్తున్నారన్నారు. జాతీయస్థాయి పోటీలకు ధీటుగా ఇండోర్ హాల్‌లో పోటీలు జరుగుతున్నాయని, ఇది ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ నిర్వాహకులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదన్నారు. ఎస్‌జీఎఫ్ మార్గదర్శకాల ప్రకారం క్రీడాకారులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి బోజన ఏర్పాట్లు చేశారన్నారు. క్రీడాకారుల నుంచి కూడా మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని తెలిపారు. ఇందుకు ఆయన నున్న జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. క్రీడాకారులు ఆరోగ్యంగా ఉంటేనే ఆటలలో మంచి ప్రతిభ కనబరుస్తారని, అందుకోసం నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంలో నున్న హైస్కూల్‌ను ఆయన అభినందించారు.

# దోమల నిర్మూలనకు విస్తృతమైన చర్యలు








**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు దోమల నిర్మూలనకై విస్తృతమైన చర్యలు చేపట్టారు ప్రజారోగ్యం మలేరియా సిబ్బంది. అందులో భాగంగా బుధవారం ఉదయం కోటి నగర్, రామకృష్ణాపురం, అజిత్ సింగ్ నగర్, గాంధీనగర్ ప్రాంతాలన్నీ బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు పర్యటించి క్షేత్రస్థాయిలో ఏ ఎల్ ఓ(యాంటీ లార్వా ఆపరేషన్లు), పి డి పి (పెరి డోమెస్టిక్ ప్లేసెస్)చర్యలు చేపట్టారు. యాంటీ లార్వా ఆపరేషన్లలో భాగంగా కల్వర్ట్ల లో ఫాగింగ్, సైడ్ డ్రైన్ల లో ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే, బుడమేరు కాలువలో గుర్రపు డెక్కలను బోట్ల సహాయం తో తొలగించి, ఏలూరు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను ట్రక్సర్ మెషిన్లతో తొలగించి, నీటి ప్రవాహానిలో ఎటువంటి ఆటంకం లేకుండా దోమల నిర్మూలల కై చర్యలు తీసుకున్నారు. ఆ ప్రాంతాలలో ప్రజలు నివసిస్తున్న ఇళ్ల పరిసరాలలో ఉన్న డ్రమ్ములలో, పూల కుండీలలో, ఖాళీ స్థలాలలో, టైరులలో, ట్యాంకులలో నిల్వ నీరును తొలగించి పిడిపి (పెరి డొమెస్టిక్ ప్లేసెస్ ) చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఇటువంటి యాంటీ లార్వే ఆపరేషన్లు మరియు పి డిపి ఆక్టివిటీలు నగరం మొత్తం క్రమ తప్పకుండా చేసుకొస్తున్నారని, తద్వారా దోమలను నిర్మూలించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులు వస్తున్నారు మీ సరుకులు సర్దుకోండిరో.......

- ఆక్రమణపై విరుచుకుపడ్డ పోలీసులు
- సరుకులు చక చకా లోనికి సర్దేసుకొన్న వ్యాపారులు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో రోడ్ల అక్రమ ఆక్రమణల నియంత్రణ చర్యలు విషయంలో ఎన్నోఏళ్ళుగా పోలీసులకు ఆక్రమణల దారులకు నువ్వా నేనా...అంటూ ఓ విధమైన నిశ్శబ్దం యుద్ధమే జరుగుతున్నా పోలీసులు మాత్రం పూర్తిగా నియంత్రణ చేయలేక చేతులు ఎత్తేశారనే చెప్పాలి. దానికి బలమైన కారణం ఆక్రమణల దారులకు వెనిక రాజకీయ పార్టీలు నాయకులు అండదండలే.....ఐనా. పోలీసులు మాత్రం ప్రజల విమర్శలు వచ్చిపడుతున్నాయని అప్పుడప్పుడు ఆక్రమణల తొలిగిస్తూ వ్యాపారులను భయ పెడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు క్రైమ్ డిసిపి/ట్రాఫిక్ ఇంచార్జ్ ,డాక్టర్ కె తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల ప్రకారం వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు సూచన మేరకు కె ఆర్ మార్కెట్ నుండి భావ నారాయణ స్ట్రీట్ లో గల వివిధ రకాలైన దుకాణదారులు మరియు పండ్ల వ్యాపారులు వారి యొక్క సామాగ్రిని రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టి వ్యాపారం చేస్తున్న వారిని నివారించేందుకు బుధవారం కసరత్తు చేశారు. ఒకవైపు ట్రాఫిక్ పోలీసులు, మరోవైపు శాంతి భద్రతల విభాగం పోలీసులు మూకుమ్మడిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వ్యాపారులు షాపు ఎదురుగా ద్విచక్ర వాహనాలను నిలుపుదల చేరుస్తున్నందున భావ నారాయణ వీధిలో నడుస్తున్న పాదచారులకు ఆటంకం, రద్దీ ఎక్కువ ఉండటం వల్ల కె ఆర్ మార్కెట్ నుండి భావనారాయణ వీధి వరకు గల ప్రాంతంలో ట్రాఫిక్ కి, పాదచారులు కు అంతరాయం కలిగిస్తున్న షాపు లపై ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షాపులు ముందు పెట్టిన వివిధ రకాల వస్తువులను తొలగించారు. ద్విచక్ర వాహనాలకు స్పాట్ చలానాలు విధించారు. అక్కడ వ్యాపారం నిర్వహిస్తున్న వివిధ రకాలైన షాపుల యజమానులను పిలిపించి పాదచారులకు, ట్రాఫిక్ నకు అంతరాయం కలగకుండా వ్యాపారం నిర్వహించాలని, లేనియెడల చర్యలు తీవ్రంగా ఉంటాయని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ అధికారులు వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సీఐ ఉమామహేశ్వర రావు , వన్ టౌన్ సి ఐ గురు ప్రకాష్ ,ఎస్సై శ్రీధర్ , సిబ్బంది పాల్గొన్నారు.

## పైపులు లీక్ చేసి.. బూడిద అక్రమ లోడింగ్



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):**కాసుల కోసం ప్రజల ఆరోగ్యం తో చెలగాటం ఆడుతున్న బూడిద మాఫియా. బుధవారం నాడు ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డు లో పైపులు లీక్ చేసి బూడిద అక్రమ లోడింగ్ చేసారు.బూడిద మాఫియాకు సంపూర్ణ సహకారం అందిస్తున్న డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ అధికారులు అని ఆరోపణలు ఉన్నాయి.నివాసాల నడుమ బూడిద లోడింగ్ చేస్తున్న అక్రమార్కులు దోచేస్తూన్నారు.ఇళ్ల మధ్యలో బూడిద లోడింగ్ చేస్తున్న నేపథ్యంలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఖిల్లా రోడ్డు ప్రాంత వాసులు.

# వీడిన మహిళ హత్య కేసు మిస్టరీ

**అక్రమ సంబంధంమే హత్యకు కారణం**

**నేరస్థుడిని అరెస్ట్ చేసి మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):** సంచలనం కలిగించిన మహిళ హత్య మిస్టరీ ను చాకచక్యం గా ఛేదించారు ఇబ్రహీంపట్నం పోలీసులు. ఈ నెల 11 న కొండపల్లి ఇండస్ట్రియల్ పార్క్ వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని కనుగొన్నారు. మృతురాలు మణి కొండపల్లి వాసి గా గుర్తించారు. పోలీస్ కమీషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం పోలీసులు 2 ప్రత్యేక బృందాలుగా ఏర్పడికేసు దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసును ఛేదించి హంతకుడు ఉత్తరప్రదేశ్ కి చెందిన తిమల్ నిసాద్( 25) ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ హంతకుడు శర్మ సిలిడర్స్ కంపెనీ లో పనిచేస్తున్న మణి తో పరిచయం ఏర్పడి ఆమెతో శారీరక సంబంధం ఏర్పాటు చేసుకున్నాడు. ఈనెల 10 తేదీన కలవమని ముద్దాయి అడుగగా ఆమె నిరాకరించినందున ఆమె చీరతోనే గొంతు నులిమి హత్య చేసినట్లు అంగీకరించాడు. అనంతరం ఆమె సెల్ తో సొంత ఊరు ఉత్తరప్రదేశ్ పారిపోయాడు. కేసును అది త్వరగా చాకచక్యంతో చేదించి ప్రతిభ కనబరచిన ఇబ్రహీంపట్నం ఎస్సై సేనాపతి శ్రీనివాసరావు, సిబ్బంది కనక కుమార్, ఆంజనేయులు మరియు సంతోష్ లను నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు మరియు మరియు ఇబ్రహింపట్నం సీఐ చంద్రశేఖర్ అభినందిచారు. ఈ సమావేశంలో ఎస్ ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షాలు.

**భారీ ఈదురు గాలులతో నేలకొరిగిన వృక్షాలు.**



**మచిలీపట్నం అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అక్టోబర్ నెలలో సముద్ర తీర ప్రాంతాల్లో వాయుగుండాలు, తుఫాన్లు ప్రభావం ఎక్కువగా ఉంటుంది . ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండం గా మారడంతో మచిలీపట్నంలో గత మూడు రోజుల నుండి ఎడతెరప లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల ప్రభావంతో నగరంలో పలు లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయమయ్యాయి. ప్రజా జీవనం వర్ష ప్రభావంతో స్తంభించింది. ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షాలకి మురుగు డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. మురుగునీటి కాలువలు పొంగి రోడ్లపై ప్రవహించడం వల్ల ప్రజలకు అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది. నగరపాలక సంస్థ అధికారులు అంటు వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు ప్రవహిస్తున్న ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్లతో మెరుగైన శానిటేషన్ నిర్వహించాలి. వర్షంతో పాటు భారీ ఈదురుగాలలు వియ్యడం తో మచిలీపట్నం మంగినపూడి బీచ్ రోడ్ లో సిరివెళ్ల పాలెం ప్రాంతంలో భారీ వృక్షం నేలకొరిగింది. దీనితో కొంత సమయం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా హుటాహుటిన ఫైర్, విపత్తుల సిబ్బంది మిషన్లతో భారీ వృక్షాన్ని నరికి రోడ్డుపై తొలగించారు. దీనితో మరల యధావిధిగా మంగినపూడి బీచ్ రోడ్ లో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.

# దాతృత్వం, సేవా గుణం గొప్ప వరం

**సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు ఆదర్శం**

**సేవే సత్యం -సేవే నిత్యం పురస్కారాలు ప్రధానం చేసిన మంత్రి సుభాష్**





**రామచంద్రపురం, అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నేటి సమాజంలో దాతృత్వం, సేవా గుణం కలిగి ఉండడం గొప్ప వరమని, ఆ దిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సామాజిక సేవలో ముందుకు సాగడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నిర్వహించిన సేవే సత్యం.. సేవే నిత్యం పురస్కార్ -2025 కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజసేవే పరమావధిగా భావిస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు, వితంతువులకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం జాబ్ మేళాలో నిర్వహించి తమ వంతు పాత్రను పోషిస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం కావాలన్నారు. సమాజం నుంచి మనం ఏమి పొందామని కాకుండా సమాజానికి మనం తిరిగి ఏమి ఇచ్చాం అనే ఆలోచన గొప్పదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం పే బ్యాక్ టు ద సొసైటీ నినాదం అన్నారు. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి గౌరవించాలని ఈ అవార్డులు ప్రధానం చేయడం ఆనందకరమన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సాటివారి కష్టాల్లో సహాయ పడటం లో ఉన్న సంతృప్తి మరి ఎక్కడా దొరకదు అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం ప్రజలు రుణం తీర్చుకునే అవకాశం సామాజిక సేవల ద్వారా కలిగిందన్నారు. ఇకనుంచి ప్రతి ఏటా తన పుట్టినరోజున అక్టోబర్ 20న ఈ అవార్డుల ప్రధానోత్సవం కొనసాగిస్తామన్నారు. అందరినీ ప్రేమించు .. అందరినీ సేవించు .. ఎప్పుడూ సాయం చేయి.. ఎవరిని బాధించకు అనే మానవత్వపు సందేశాలతో ముందుకుసాగుతామని వెల్లడించారు. జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తసంబంధీకులు కూడా పట్టించుకోని ఈ రోజుల్లో సేవే కర్తవ్యం గా సొంత నిధులను వెచ్చించి ఎంతోమందికి దారి చూపుతున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందరికి ఆదర్శం అన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తాము ఎప్పుడు అండగా ఉండి వెన్ను దన్నుగా నిలుస్తామన్నారు. సత్యం వాసంశెట్టి ట్రస్టు సేవలు నియోజవర్గ పేదలు పాలిట వరమన్నారు. అనంతరం సమాజానికి పలు రూపాల్లో సేవలు అందిస్తున్న ఐదుగురు ప్రతిభావంతులకు మంత్రి సుభాష్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం చేసారు.

**అవార్డు గ్రహీతలు వీరే** రాజా కాకర్లపూడి నరసరాజు మాజీ మున్సిపల్ చైర్మన్, వెల్ల కామెర్ల మందును ప్రజలకు అందిస్తూ సేవలు అందిస్తున్న గుండుభోగుల లక్ష్మణరావు, నిరుపేదలకు తమ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్న పోలిశెట్టి చంద్రశేఖర్ (జనసేన ఇన్చార్జి ), కొప్పిశెట్టి శ్రీకృష్ణ సాయి (రేవతి సైన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు), అంగవైకల్యాన్ని అధిగమించి మెగా డీఎస్సీలో ఉపాధ్యాయునిగా ఎన్నికైన కసిరెడ్డి సత్తిబాబును, ఆయనకు అన్నీ తానై నడిపించిన సోదరుడు సురేష్ ను అవార్డులతో మంత్రి సుభాష్ జ్ఞాపికలు, దుసశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి పార్టీ నాయకులు పాల్గొని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు సభలో కొనియాడారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కమ్మరి సంఘం చేయూత






**దమ్మాయిగూడ, అక్టోబర్ 22:(వార్త ప్రభ)**దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో దమ్మాయి గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పరామారావు, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడ్చల్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, గత కొద్ది రోజులుగా ఆర్ జీకే కాలనిలోనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమస్యలను గ్రహించి విద్యార్థులకు మద్దతుగా దాతలు కమ్మ సంఘం వారిని సంప్రదించగా దమ్మాయిగూడ కమ్మ సంఘం అధ్యక్షులు సాంబశివరావు, జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, మరియు వారి కమిటీ సభ్యులు వెంటనే స్పందించి బుధవారం విద్యార్థులకు తినడానికి 150 ప్లేట్లు ,151 , గ్లాస్ లు మరియు 1 బీరువా ,2 రాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి,మరియు నవభారత్ బ్యాంక్ చైర్మన్ పాండురంగారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్జికే కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు పోతరాజు రాములు, మరియు స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానాల జీర్ణోద్ధరణకు విరాళాల వెల్లువ...



**గుడ్లవల్లేరు:అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ దేవస్థానాల జీర్ణోద్ధరణ పనులకు పలువురు దాతల నుంచి విరాళాలు బుధవారం వెల్లువెత్తాయి. పోలవరపు రామకోటేశ్వరరావు స్మారకార్థం ఆయన పెద్ద కుమారుడు, కోడలు పోలవరపు వెంకటేశ్వరరావు, విద్యామల దంపతులు (ఆంధ్రాబ్యాంక్) రూ.20,232, చిన్న కుమారుడు పోలవరపు విజయ్‌కుమార్ రూ.10,116, కొనుకొలను మధుసూధనరావ ు(కె.ఎం.ఆర్), వరలక్ష్మి దంపతులు రూ.18వేలు, కొసరాజు నారాయణ ప్రసాద్, సీత దంపతులు రూ.5వేల విరాళాల్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్ వల్లభనేని బుడ్డిబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు వెనిగెళ్ల రాము, కాగితం ఆదినారాయణ, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో నాగుల చవితికి విశేష ఏర్పాట్లు.

**చవితి నాడు ఆర్జిత సేవలు రద్దు.**

**భక్తులకు ఉచితంగా పాలు, మజ్జిగ, మంచినీరు,అన్నప్రసాదం పంపిణీ**



**మోపిదేవి: అవనిగడ్డ: అక్టోబర్ 22(వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 25న నాగుల చవితి పండుగ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం విశేష ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామి వారి స్వయంభూ క్షేత్రమైన మోపిదేవి ఆలయానికి ఈనెల 25వతేది శనివారం నాగుల చవితి పండుగ సందర్భంగా యాభై వేల మంది భక్తులు హాజరవుతారన్న అంచనాతో విశేష ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పండుగరోజు తెల్లవారుజామున రెండున్నర గంటలకు స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులచే స్వామివారి నాగపుట్ట వద్ద తొలి వల్మీక పూజా , అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు చెప్పారు. ఉదయం ఎనిమిది గంటలకు స్వామివారికి బాల భోగ నివేదన అనంతరం తిరిగి భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నారు. సాయంత్రం ఆరు గంటల ముప్పై నిముషాలకు మహానివేధన,పంచ హారతులు,నీరాజన మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి తదితర కార్యక్రమాలు జరుపుతామన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో పాటు పిల్లలకు పాలు , మజ్జిగ, మంచినీరు, అన్నప్రసాదం, పులిహోర లను భక్తులకు ఉచితంగా అందిస్తామన్నారు. భక్తులు అధికారులు, సిబ్బందికి సహకరించి పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ,నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిన బూనాలి!



మనసులోని మలినాలు
కరగాలి కరగాలి
శుద్ధమైన హృదయాలు
కావాలి కావాలి
భేదాభిప్రాయాలుజి
తొలగాలి తొలగాలి
సమైక్యత భావాలు
విరియాలి విరియాలి
పగ, ప్రతీకారాలు
మానాలి మానాలి
అన్నదమ్ముల మాదిరి
బ్రతకాలి బ్రతకాలి
మదిని కుళ్ళు కుతంత్రాలు
వీడాలి వీడాలి
హానికరం వివాదాలు
అణచాలి అణచాలి

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,సెల్:99664145

# నేటి నుంచి ఆధార్ క్యాంపులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని సచివాలయాలో ఈ నెల 23 నుంచి 30 వరకు ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డి.శకుంతల బుధవారం ఒక ప్రకటన తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల పరిధిలోని ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు ఆధార్ నమోదు చేసుకోవాలని కోరారు. పెండింగ్ ఆధార్ లు పూర్తి చేసేందుకు ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సచివాలయాల్లో దరఖాస్తులు రాసేందుకు సచివాలయ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు విధులు నిర్వహించాలని ఆదేశించారు. 23న కాచవరం ఎంపీయూపీ ఉర్దూ స్కూల్, 24న గుంటుపల్లి జడ్పీ హైస్కూల్, 25న కేతనకొండ ఎంపీయూపీ స్కూలు, 27న కొటికలపూడి ఎంపీ యూపీ స్కూల్, 28న జూపూడి అంగన్ వాడీ సెంటర్, 29న తుమ్మలపాలెం ఎంపీయూపీ స్కూల్, 30న చిలుకూరు ఎంపీయూపీ స్కూల్ లో నిర్వహించే ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# చేజర్ల లో పొంగి ప్రవహిస్తున్న నల్లవాగు

**ఆత్మకూరు ఆర్డీవో, డిఎస్పి లు పరిశీలన..**



**చేజర్ల అక్టోబర్ 22 (వార్తాప్రభ)** మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని యనమదల గ్రామ సమీపంలోని నల్లవాగు పొంగి ప్రవహిస్తుండ దంతో బుధవారం ఆత్మకూరు ఆర్డీవో పావని డిఎస్పి వేణుగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాగుకు రెండు వైపులా రోడ్డుపై ముళ్ళకంచెలను ఏర్పాటు చేయడంతో ఎలాంటి వాహనాలను వెళ్లకుండా చూడాలని సూచించారు. నల్లవాగు దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా రెవిన్యూ పోలీస్ శాఖలు వివిధ మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా నందం వసంత జయంతి.



**మచిలీపట్నం అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ కథ, నవల రచయిత, పాత్రికేయులు నందం రామారావు ప్రథమ కుమార్తె నందం వసంత జయంతిని బుధవారం మచిలీపట్నం చిలకలపూడిలోని అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. నందం వసంత పెడన జిల్లా పరిషత్ హై స్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉండగా కోవిడ్ బారినపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2022 పరమపదించారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దారు. అక్టోబర్ 22న వసంత 55వ జయంతిని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కరెడ్ల సుశీల, వార్తా ప్రభ రిపోర్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెడ్ల అంజని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**రహదారులపై వేడుకలు నిర్వహిస్తూ ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదు - బందరు డి.ఎస్.పి.**



**మచిలీపట్నం అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంతోష కార్యక్రమాలు, వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలు, పుట్టినరోజులు సందర్భం ఏదైనా రహదారులపై వేడుకల పేరుతో కేక్ కటింగ్ లు చేస్తూ సంబరాలు జరుపుకుంటూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తే సహించేది లేదని బందరు డిఎస్పి సిహెచ్ రాజా హెచ్చరించారు. అలా కాకుండా ఎవరైనా రహదారులపై కేక్ కటింగ్ లు, ఇతర కార్యక్రమాలు చేస్తూ వాహనాల రాకపోక లకు అంతరాయం కలిగిస్తూ, ప్రజా రవాణాకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పబ్లిక్ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారం కేసును నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. రోడ్లపై వేడుకలు చేసుకోవడానికి ఎటువంటి అనుమతులు లేవు. ఎవరైనా పోలీస్ వారి ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు.

# అల్పపీడనం ప్రభావం తో భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తహాశీల్దార్ రామచంద్రరావు**

**కనిగిరి అక్టోబర్ 22 వార్తా ప్రభ ప్రతినిధి** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో బుధవారం భారీ వర్షం కురవడంతో పామూరు పట్టణంలోని రహదారులన్నీ జలమయమైనాయి. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పామూరు తహాశీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు సూచించారు. బుధవారం పామూరు మండలంలోని వర్ష ప్రభావిత గ్రామాల్లో తహాశీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. జలమయమైన కాలనీలు, రహదారులను తహాశీల్దార్ పరిశీలించారు. భారీ వర్షాలకు ఏమైనా విపత్కర పరిస్థితులు ఎదురైతే వెంటనే సమాచారాన్ని అధికారులకు తెలపాలని సూచించారు.



# నకిలీ మద్యం కేసులో నార్కో అనాలసీస్ టెస్ట్ కు సిద్ధం

**● చంద్రబాబు,లోకేష్ సిద్ధమా ● ఆరోగ్య శ్రీ డబ్బులు ఇవ్వలేరు కాని నారా వారి సారా టానిక్ మాత్రం ఫ్రీ ● మైలవరం నియోజకవర్గం లో 70వేల సంతకాలు టార్గెట్ ● మాజీ మంత్రి జోగి రమేష్**





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):** కల్తీ మద్యం కేసులో తాను నార్కో అనాలసిస్ పరీక్షకు సిద్ధమని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సిద్ధమా? అని మాజీ మంత్రి, వైసీపీ మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నంలోని జోగి నివాసంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి మొదటి సంతకం స్వయంగా జోగి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వలేని చంద్రబాబు నారా వారి సారా టానిక్ అందరికీ అందిస్తున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మైలవరంలో 70 వేల సంతకాల టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు. నాలుగు మండలాలకు సంతకాల సేకరణ కోసం ఇన్ చార్జిలను నియమించారు. చంద్రగూడెం నుంచి 15 మంది టీడీపీ, జనసేన పార్టీ నాయకులు వైసీపీలో చేరారు. సమావేశంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరి పెట్టుకొని విద్యార్థి ఆత్మహత్య



**మైలవరం: అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం పట్టణం లోని ఓ కళాశాలకు చెందిన విద్యార్థి బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సేకరించిన వివరాల ప్రకారం వెస్ట్ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన గొర్రె రామయ్య కుమారుడు గొర్రె అరవింద్(22) ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకున్నాడని స్నేహితుల దగ్గర అప్పులు తీసుకుని ఆ అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకుని ఉంటాడని అతని స్నేహితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఎస్ఐ సుధాకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గా గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నిక పై పలువురు హర్షం



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 22( వార్త ప్రభ)** విద్యార్థి నాయకుడి నుంచీ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి స్థాయికి ఎదిగిన పేదింటి ముద్దు బిడ్డ గుజ్జుల ఈశ్వరయ్య కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈశ్వరయ్య ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపిన వారిలో పెనుగంచిప్రోలు మండల సీపీఐ సీనియర్ నాయకులు వలంకొండ బ్రహ్మం, మాజీ ఎంపిపి, సీపీఐ నాయకులు పొన్నం నరసింహారావు, మండల సీపీఐ కార్యదర్శి కనక పూడి బాబురావు, చల్లాల శివాజీ ( సిద్దాంతి), గడ్డం. శ్రీనివాసరరావు, కటారపు కన్నయ్య, ఇంటూరి. ప్రవీణ్ (7వార్డు మెంబర్), జక్కులూరి. వెంకటేశ్వర్లు ఉన్నారు.

# హొటల్స్ పై దుష్ప్రచారాన్ని ఖండించిన చాంబర్ ఆఫ్ కామర్స్



**అమలాపురం అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమలాపురం పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం వర ప్రసాద్ ఆద్వర్యంలో అమలాపురం కోకస్ లాడ్జిలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం వర ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల ఒక యువకుడు బిర్యానీ తిని మృతి చెందాడని ఒక అవాస్తవమైన వార్త సోషల్ మీడియాలోని వైరల్ అయిందని, బిర్యానీలో వచ్చింది మండ్రకప్ప , తేలు, వంటివి కాదని వీడియో కూడా నిజమైనది అని ఎవరు ధ్రువీకరించలేదని, అవాస్తవం అని ఆయన అన్నారు. అతను బిర్యానీ తిని మృతి చెందలేదని, బ్లెడ్ క్లాట్ అవడం వలన హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందడం జరిగిందని మృతుడి తండ్రి , బంధువులు కూడా తెలిపారని, అలాగే వైద్యులు కూడా గత మూడు నెలలుగా అతని ప్రైవేట్ హాస్పటల్ లో వైద్యం చేయించుకుంటున్నాడని,అతను అనారోగ్య సమస్యలతో హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడని, ధ్రువీకరించారు అన్నారు, సోషల్ మీడియాలో ఏదైనా వార్త వస్తే అది నిజమా, కాదా అని నిర్ధారించుకుని షేర్ చేయాలని అన్నారు. ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులను కూడా ఎటువంటి కంప్లైంట్లు రాలేదని దృవీకరించారు, ఈ ఘటనపై హొటల్ ప్రతినిధులు మాట్లాడుతూ అవాస్తవాలు షేర్ చేయడం వలన హొటల్ వ్యాపారులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి తండ్రి గంగాధర్ తన కుమారుడు అనారోగ్యం కారణం వల్లనే చనిపోయాడని, తల్లిదండ్రులు చెప్పుంది నికరమని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దని, తన కుమారుని మృతిని వ్యక్తిగత కారణాలతో ప్రచారం చేయవద్దని, ఇలాంటి వార్తలని వైరల్ చేయటం సరికాదన్నారు. దీనిని ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున వ్యాపారస్తులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులుకొమ్మూరి వెంకటాచలప్రసాద్, చాంబర్ సలహాదారులు నల్లా పవన్ కుమార్, హొటల్స్ అసోసియేషన్ సెక్రటరీ కోకా రాంబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణు మూర్తి (విష్ణు శ్రీ రెస్టారెంట్),గారపాటి వంశీ,(జీకే రెస్టారెంట్ ) బాలూ (గణపతి రెస్టారెంట్ ), సురేష్ నాయుడు (హ్యాపీ రెస్టారెంట్), డి.నాయుడు (గ్రీన్ పార్క్) చిక్కం గణేష్ (బొండం బాబాయ్ హొటల్ ), హరిబాబు (తారా రెస్టారెంట్) మరియు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

# శైవ క్షేత్రాలలో కార్తీక శోభ



**కోడూరు ,అక్టోబర్22( వార్తా ప్రభ):** కోడూరు మండలంలోని శైవ క్షేత్రాలలో కార్తీక మాస ప్రారంభం సందర్భంగా కార్తీక శోభ నెలకుంది. బుధవారం కోడూరు శివరామకృష్ణ క్షేత్రం నందు, లింగారెడ్డి పాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత గోకనేశ్వర స్వామిఆలయం నందు, వేణుగోపాలపురం శివాలయం నందు వేకువ జాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకకం నిర్వహించి, పుష్ప పూజలు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు ఆలయాల వద్దకు తరలిరావడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

# సిసి రోడ్ నిర్మాణ పనులుకు శంకుస్థాపన



**మైలవరం అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం పట్టణం లోని రాజా పేటలో సిసి రోడ్డు నిర్మాణా నికి తెదేపా నాయకులు బుధవారం శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 32 లక్షలతో 600 మీటర్లు మేర 7 రోడ్లు నిర్మించనున్నట్లు స్థానిక పంజాయితీ రాజ్ ఏఈ రమణమ్మ తెలిపారు.తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్,మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్,మాజీ ఎంపీటీసి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జెల్లి కృష్ణ, షేక్ షాహానా బేగం,టీడీపీ పట్టణ అధ్యక్షుడు కరీం దాదా, దూరు బాలకృష్ణ, ఇతర నాయకులు టెంకాయిలు కొట్టి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత పాల్గొన్నారు.

# మండలి వెంకటకృష్ణారావుకి నివాళు లర్పించిన అన్నం వెంకట సుబ్బారావు



**కోడూరు అక్టోబర్ 22 (వార్తా ప్రభ) :** దివిసీమ గాంధీ, మాజీ మంత్రివర్యులు మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలను కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మరే గంగయ్య పర్యవేక్షణలో ప్రతిరోజు నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు కోడూరు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు అన్నం వెంకట సుబ్బారావు మండలి వెంకటకృష్ణరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ దివిసీమ ప్రాంతానికి కృష్ణారావు చేసిన సేవలను కొనియాడారు. టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పూత బోయిన కరుణ్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంగళగిరి శ్రీనివాసరావు ,ముద్దినేని చంద్రరావు,కాగిత రామారావు, అప్పికట్ల వినోద్,కొల్లు వెంకటేశ్వరరావు, శ్రీ గోకర్ణేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కడవకొల్లు శ్రీనివాసరావు, సనక జగన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, పెద్ది బాబురావు, బెల్లంకొండ సుబ్బయ్య, బచ్చు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారికి ప్రత్యేక పూజలు



**విస్సన్నపేట అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విరివిగా భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వల్లభనేని వంశీ పుట్టినరోజు వేడుకలు.



**గన్నవరం, అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముస్తాబాద్ గ్రామంలో మర్రిచెట్టు సెంటర్ వద్ద బండారుపల్లి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ , పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మేచినేని బాబు , ఎలిజిబెత్ రాణి, మాజీ సర్పంచ్ కైలే ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మున్ని, ఆజాం, షరీఫ్, బాజీ, నరసింహారెడ్డి, మేచినేని విజయ్, పల్లి వీరయ్య, శ్రీకాంత్, నక్కా మధు, కూరేటి తంబి , మోరం నాని, సుభాని, ధన కోటేశ్వరరావు, నంద, నరేష్, రాజేష్, జగపతి , ఎద్దు నాగబాబు, చిన్ని, విజయ్ , ఉదయ భాస్కర్ మరియు బండారుపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు...

# సడక్ రోడ్ ప్రభుత్వ కాలనీ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**బిజేపి నాయకులు**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం సడక్ రోడ్ లో ప్రభుత్వం లో వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు స్థానిక బీజేపీ నాయకులు. సుమారుగా 1600 ప్లాట్లు ఇల్లు లేని పేదవారికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న వారికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. కనీస సదుపాయాలైన రోడ్డులు, డ్రైనేజీ, మంచినీటి వసతి కల్పిస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి తెలుగు దేశం తరపున పోటీ చేసిన వసంత కృష్ణప్రసాద్ గెలిచిన ఆరు నెలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాని హామీ ఇచ్చిన నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. ఎన్ని సార్లు మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ ఛైర్మన్,స్థానిక ప్రజా ప్రతినిధులు కి చెప్పిన లాభం లేదని తెలిపారు.కావున వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణమోహన్, నక్క రమేష్,కారుకుమల్లి సత్యవతి, పసుమర్తి సుబ్రమణ్యం, నడకుదీటి కృష్ణంరాజు,జగదీశ్, రాంకో నాగేశ్వరావు,గోవిందు, గోపి, ప్రజలు పాల్గొన్నారు.

# హెచ్ఎం కృపావతికి ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 22( వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణానికి చెందిన ఎస్ఏ ఇంగ్లీష్ ప్రధానోపాధ్యాయిని సిహెచ్.కృపావతికి డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు – 2025 లభించింది. అవార్డు గ్రహీత కృపావతి ప్రస్తుతం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం సీతారాంపురం ఎంపీయూపీ స్కూల్ లో ప్రధానోపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. విద్యారంగంలో ఆమె అందించిన విశేష సేవలు, ప్రతిభ కలిగిన విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహాలు, కోవిడ్ సమయంలో అందించిన ఆర్థిక సాయం, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. కలాం జయంతిని పురస్కరించుకుని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్పీఎల్ టీవో) ఆధ్వర్యంలో గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఈ నెల 26న జరిగే సభలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. కృపావతికి గతంలో అనేక అవార్డులు లభించాయి.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి




**విస్సన్నపేట అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి )**స్థానిక మండలంలోని కలగర గ్రామపంచాయతీ శివారు ములకలపాటి వారిగూడెంలో వైసిపి నాయకులు కలగర మాజీ వార్డు సభ్యులు పొద్దుటూరు మాధవరావు చనిపోవడంతో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కలగర గ్రామ పార్టీ అధ్యక్షులు నారగాని నాగేశ్వరరావు, మద్ది రెడ్డి రామచంద్రారెడ్డి , మాజీ సర్పంచ్ కొప్పురి తిరుపతి రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం పీహెచ్ సీలో జిల్లా వైద్యాధికారి తనిఖీలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని బుధవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో మందుల లభ్యత, స్టాకు వివరాలు, అత్యవసర మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిసరాల పరిశుభ్రత, రోగులకు కావలసిన వసతులు, తాగునీరు పరిశీలించారు. చిన్న చిన్న లోపాలను వెంటనే సరి చేయాలని ఆదేశించారు. కాచవరంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, హెల్త్ వెల్ నెస్ సెంటర్ ను కూడా పరిశీలించారు. ఇక్కడ ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి ఆరా తీశారు. అన్ని సేవలను ఆన్ లైన్ చేస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. 24న కేంద్ర ప్రభరీ అధికారి, నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ ఎన్.అశోక్ బాబు కాచవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ఇబ్రహీంపట్నం పీహెచ్ సీలను సందర్శించనున్న నేపథ్యంలో ఏఏ అంశాలను ప్రస్తావిస్తారో ముందుగానే పర్యవేక్షించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# సాంస్కృతి కాపాడుకుంటూ, స్నేహ బంధాలను పెంచుకోవడం "సదర్" ప్రాముఖ్యత

***అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ యాదవ్, జాతీయ క్రమశిక్షణ సంఘం చైర్మన్ పి.ఎల్.పి. యాదవ్***







**హైదరాబాద్, అక్టోబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణలో నిర్వహిస్తున్నటువంటి యాదవుల ముఖ్యమైనటువంటి సదరు పండుగ దీపావళి తరువాత రెండు రోజులకు వస్తుందని ఈ సదర్ లో వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చినటువంటి దున్న రాజులను ప్రదర్శనగా ఉంచుతామని అఖిలభారత యాదవ మహా సంఘం తెలంగాణ శాఖ అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ యాదవ్ పైల్వాన్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చినటువంటి అనేకమంది యాదవులకు తన ఇంటిలో ఆశ్రయాన్ని ఆతిథ్యాన్ని ఇస్తూ తన విశాల హృదయాన్ని వారు చాటుకుంటున్నారని అఖిలభారత యాదవ మహా సంఘం జాతీయ క్రమశిక్షణ సంఘం చైర్మన్ పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలియజేశారు. తామంతా 20 మందిని ప్రకాశం జిల్లాలోని మార్కాపురం డివిజన్ నుండి ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా శీను ఫైల్ మాన్ మరియు లడ్డు యాదవ్ చిట్టిపోయిన సందీప్ యాదవ్, ఆహ్వానం మేరకు హైదరాబాదుకు వచ్చామని తమకు అన్ని విధాల అతిధి మర్యాదలు చేయడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆయన తెలియజేశారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ స్నేహబంధాలను పెంచుకోవడంలో భాగంగా యాదవులు పరస్పరం ఇటువంటి విభిన్నమైనటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. తనతో పాటుగా శ్రీ కాటమరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, డివిజన్ యాదవ్ యూత్ అధ్యక్షులు బుర్రి బుల్లెట్ శ్రీనివాస్ యాదవ్,కొండా యాదవ్ మరికొందరు కాటమరాజు ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నట్లు పి.ఎల్.పి. యాదవ్ పేర్కొన్నారు.

# పెట్టుబడులకు స్వర్గధామిగా మారిన స్వర్ణాంధ్రప్రదేశ్.....

- సీఎం చంద్రబాబు ఐటీ మంత్రి నారా లోకేష్ లు కృషి ఫలితమే ఏపీలో పరిశ్రమలు
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్.....



**అమరావతి,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెట్టుబడులకు కేంద్ర బిందువుగా ఏపీ మారిందని విశాఖపట్నంలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ వంటి ప్రముఖ సంస్థల రాకతో రాష్ట్రం దేశంలోనే ఐటీ, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో గణనీయంగా వెలుగొందుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ తెలిపారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లోనే రాష్ట్రానికి రూ.10,06,799 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని ఆయన తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన ప్రోత్సాహక ప్యాకేజీలు, ఫ్రెండ్లీ పాలసీలు ద్వారా పారిశ్రామిక వృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందని. ముఖ్యంగా, పరిశ్రమలకు భూమిని తక్కువ ధరకు కేటాయించడం, పన్ను మినహాయింపులు, డీకార్బనైజేషన్ సబ్సిడీ వంటి విధానాలతో పరిశ్రమలు కొత్తగా రావడాన్ని ప్రోత్సహించిందని, సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను మరింత వేగవంతం చేసి, ఎలక్ట్రానిక్ విధానంలో అనుమతులు ఇస్తోందని, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, లాజిస్టిక్స్ హబ్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు రాబట్టేందుకు పలు రకాల పాలసీలను ప్రకటించిందని ఆయన తెలిపారు నూతన ఔత్సాహికవేత్తలను ప్రోత్సహించేందుకు కొత్త ఇండస్ట్రియల్ కారిడార్లు, ఎస్సీ జెడ్ లు, క్లస్టర్లు ఏర్పాటు చేస్తుందని. నైపుణ్యాభివృద్ధి ద్వారా పరిశ్రమలకు తగిన మానవ వనరులు అందజేయడం కోసం కాలేజీల్లోనే విద్యార్థుల్లో స్కిల్ ను పెంచేందుకు ట్రైనింగ్ ఇస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమాంతరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని. అందులో భాగంగానే విశాఖను ఏఐ, ఐటీ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు అతిపెద్ద డేటా సెంటర్లో గూగుల్ సంస్థ ఒకటి పాయింట్ రూ 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో ఏఐ సిటీని ఏర్పాటు చేయనుందని ఆయన తెలిపారు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 21 ఎకరాల్లో ఏర్పాటు కానుందని, రూ 14 వందలు కోట్ల పెట్టుబడులతో సుమారు 14 వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగ కల్పనకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని ముందడుగు వేసిందని ఆయన తెలిపారు ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ కాగ్నిజెంట్ సంస్థ కూడా 21.31 ఎకరాల్లో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనుందని రూపాయి 1. 583 కోట్ల పెట్టుబడులతో ప్రత్యక్షంగా 8వేల మందికి ఈ సంస్థ ఉద్యోగాలు ఇవ్వనునదని ఆయన తెలిపారు ఈ రెండు సంస్థలకు భూమిని కేవలం ఎకరా 99 పైసలు చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ కూడా దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద 1 గిగా వాట్ డేటా సెంటర్ ను రూ 53 వేల కోట్లతో 25 వేల మందికి ఉపాధి కల్పనకు ముందుకొచ్చిందని దీనిని అధికారంగానే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా ఎక్ట్ (ట్విట్టర్ )లో ప్రకటించిందని ఆయన తెలిపారు ముంబైకి రెండు రెట్లు సామర్థ్యంతో మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ చేంజర్ గా గూగుల్ సంస్థ నిలనుందని, వీటితోపాటు ఉర్సా ఎయిర్ స్పేస్క్ కు సంబంధించిన కంపెనీలు సైతం విశాఖపట్నం కు క్యూ కడుతున్నాయని ఆయన తెలిపారు.

**పెట్టుబడుల కోసం మంత్రుల పర్యటనలు..** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్ లు పెట్టుబడును కేంద్ర బిందువుగా రాష్ట్రాన్ని మార్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు మైక్రోసాఫ్ట్ చైర్మన్ బిల్ గేట్స్, మిట్టల్ గ్రూప్ టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్ వంటి టెక్ దిగ్గజ నేతలతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశాలు నిర్వహించారని ఆయన తెలిపారు దావోస్ లో పర్యటించి రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపనకు ఉన్న అపార వనరులను అనుకూలతను పారిశ్రామికవేత్తలకు వివరించారని ఆయన తెలిపారు వారి పర్యటనలు రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతో మంచి దోహదపడ్డాయని ఆయన తెలిపారు దావోస్ సమ్మిట్ సమయంలో కాగ్నిజెంట్ కంపెనీతో భేటీ అయ్యి రాష్ట్రానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆహ్వానించారని, అనుకున్నట్టే కాగ్నిజెంట్ సంస్థను విశాఖకు తీసుకురాటంలో మంత్రి లోకేష్ సఫలీకృతం అయ్యారని ఆయన తెలిపారు ఒక జూమ్ కాల్ మీ జడ్పి అనకాపల్లికి ఒకటి పాయింట్ 1.35 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టే ఆర్సెలార్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ కంపెనీని తీసుకొచ్చారని ఆయన తెలిపారు.

**రెన్యూవబుల్ గ్రీన్ఎనర్జీరంగంపై ప్రత్యేకదృష్టి..** గ్రీన్ ఎనర్జీ పునరుత్పాదక విద్యుత్తు రంగాలను ప్రపంచ స్థాయిలో మన రాష్ట్రానికి తీసుకురావాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇప్పటికి వివిధ కంపెనీలను ప్రభుత్వం ఆమోదం తెలిపాయని ఆయన తెలిపారు వీటితో 2600 మెగా వాట్లకు పైగా సోలార్ విండో హైబ్రిడ్ స్టోరేజ్ ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయన్నారు 2030 నాటికి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించుకుందని, 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, 5 జి డబ్ల్యు ఎలక్ట ఎలక్ట్రికల్ ఎలక్ట్రోలేజర్ తయారీ 25 జి డబ్ల్యు రెన్యువ బుల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఇవన్నీ అమలు దశగా ముందుకు సాగుతున్నాయని ఆయన తెలిపారు వీటితో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ టూరిజం వంటి రంగాలలో అధిక శాతం పెట్టుబడులు ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారిని జగన్ ప్రభుత్వం తరివేసిందని ఆంధ్రప్రదేశ్ కి రావాల్సిన పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు జగన్ తరిమేశాడని పాతర్ల రమేష్ ఆరోపించారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కు అభినందనలు - ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకత్వం




**గుంటూరు,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్య కు అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొజ్జాడ యుగంధర్ పరుచూరి రాజేంద్ర బాబు లు అభినందనలు తెలియజేశారు. బుధవారం హనుమాన్ పేట దాసరి భవన్ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ను కలిసి శాలువా కప్పి, పూల బొకేతో సన్మానించారు ఈ సందర్భంగా మొజ్జడ యుగంధర్ పరుచూరి రాజేంద్ర మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నూతన రథసారధిగా యువనాయకత్వాన్ని ఎన్నుకోవడం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి బలోపేతానికి నాంది అని విద్యార్థి నాయకుడిగా యువజన నాయకుడిగా రాష్ట్రంలో అనేక సమస్యల మీద ముఖ్యంగా నిరుద్యోగ సమస్య మీద యువత ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యల మీద యువత పెడదోవ పట్టకుండా భావిభారత పౌరులుగా మారాలని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కల్తీ ఉద్యమం పై కన్వెర్ర చేసి ఉద్యమ బావుటా ఎగరవేసిన గుజ్జుల ఈశ్వరయ్య నేడు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం శుభపరిణామం అని అనేక ఉద్యమాలు నిర్వహించినటువంటి ఉద్యమ నేతగా యువజన సమాఖ్య బలోపేతం కోసం యువజన సమస్యలపై చేసే పోరాటాలకు పార్టీ నుంచి మరింత సహాయ సహకారాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా గోవిందరాజులు రాష్ట్ర సహాయ కార్యదర్శి కోన శ్రీనివాసరావు విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంకె సాయి , సింగంశెట్టి మోహన్ ప్రసాద్ , ఎన్.వెంకటేశ్వరరావు, గాలి షైనీ గాడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తోచిన సహాయమే పెద్ద ఆశయం



**పిఠాపురం,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** తోచిన సహాయం చేయడమే పెద్ద ఆశయమని, పిఠాపురం పట్టణానికి చెందిన పలువురు యాదవులు కొనియాడారు.అనారోగ్య బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళకు,వారికి తోచిన సహాయాన్ని అందజేశారు.పిఠాపురం పట్టణంలోని స్థానిక అగ్రహారం లో నివాసం ఉంటున్న యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళకు గుండెకు సంబంధించిన సమస్య రావడంతో అటు ఆర్థికంగా, ఇటు మానసికంగా ఇబ్బంది పడుతుంది.ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన పలువురు యాదవులు స్పందించారు.ఇందులో భాగంగానే కొంత మొత్తంలో నగదు, బియ్యం బస్తాను ఆమెకు అందజేసి, ఆమెలో మనోధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ మనిషికి సమస్యలు ఉంటాయని, సమస్య పూర్తిక తీర్చలేకపోయినప్పటికీ, మేమున్నామనే ధైర్యం కల్పిస్తే, సమస్యలను అధిగమించే ధైర్యం వారిలో ఏర్పడుతుందన్నారు.స్పందించిన వారిలో పిఠాపురం 12వ అదనపు జిల్లా కోర్టు, మాజీ ఏపీపీ మొల్లి నాగ మరిడి రాజు, 3వ వార్డు కౌన్సిలర్ మఠం లోవరాజు,సామాజిక కార్యకర్త గింజాల రామకృష్ణ, నేదూరి శ్రీనివాస్,మొల్లి సతీష్, గింజాల నాని, పక్కుర్తి ప్రసాద్, మొల్లి కిషోర్,అల్లబోయిన వంశీ కృష్ణ,ఆవాల మహేష్, నేదూరి గోవింద్, యలమంచిలి శ్రీను,కొల్లిబోయిన దుర్గా ప్రసాద్,కుండల నాగ సురేష్, మొల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# వైసీపీ నేతలు కొండవీటి బండారులకు ప్రమోషన్




**పెడన,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** మండలం పట్టణ వైసిపి అధ్యక్షులుగా పనిచేసిన కొండవీటి నాగబాబు బండారు మల్లికార్జున రావులకు పార్టీ పరంగా ప్రమోషన్ లభించింది. పార్టీకి వీరు చేసిన సేవలను గుర్తించిన నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి ఉప్పాల రాము ఇద్దరికీ జిల్లా పదవులను కట్టబెట్టారు. ఇకపై వీరు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులుగా పని చేయనున్నారు. నియోజకవర్గంలో కమిటీలను ప్రక్షాళన చేస్తున్ననేపథ్యంలో ఈ మార్పులు చేర్పులు జరిగాయి. తమకు ఈ పదవులను అప్పగించిన అధిష్టానానికి రాము కు వీరు కృతజ్ఞతలు తెలిపారు.

# అల్పపీడన ప్రభావంతో హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత




**కోడూరు, అక్టోబరు 22 (వార్తాప్రభ) :** అల్పపీడన ప్రభావంతో హంసలదీవి బీచ్ గేట్లు మూసి వేస్తున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సముద్రపు అలలు ఎగిసిపడుతున్నందున, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేపటి నుంచి రెండు రోజులు పాటు పాలకాయ తిప్ప వద్ద ఉన్న హంసలదీవి బీచ్ గేట్లు మూసివేస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# అట్టహాసంగా మాజీమంత్రి కొడాలి నాని జన్మదిన వేడుకలు

- కొడాలి నాని జన్మదినోత్సవ కేక్ ని కట్ చేసిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు..
- నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కొడాలి నాని జీవించాలని ఆకాంక్షించిన పార్టీ శ్రేణులు




**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) జన్మదినోత్సవ వేడుకలను రాజేంద్రనగర్ లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తొలుత మాజీ మంత్రి కొడాలి నాని జన్మదినోత్సవ కేక్ ను వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కట్ చేసి కార్యకర్తలు అభిమానులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి సాయం చేసే నైజం కలిగిన కొడాలి నాని మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతితో పాటు గుడివాడ నియోజకవర్గం అభివృద్ధిలో కొడాలి నాని కీలక పాత్ర పోషించారాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావు, పాలేటి చంటి, మెరుగుమాల కాళి, కొంకితల ఆంజనేయ ప్రసాద్, తోట నాగరాజు, అడబాల అప్పారావు, గోళ్ల రామకృష్ణ, సింహాద్రి రాంబాబు, జ్యోతుల మణికంఠ, అల్లం రామ్మోహన్, లోయ రాజేష్, తోట శివాజీ, అద్దేపల్లి పురుషోత్తం, గుదే రవి, రేమల్లి నీలాకాంత్, తాజుద్దీన్, తోట రాజేష్, బాజీ, కలపాల కిరణ్, లింగం జాన్ బెన్నీ, మామిళ్ళ ఎలిష, క్రేన్ బాబి, గంటా శ్రీనివాసరావు, తోట సాయి, కొడాలి శివ, కొర్నిపాటి గణపతి, అడపా పండు, కారే జోసఫ్, రమణ కుమార్, జోషి, బందెల కిరణ్ రాజ్, సమోసాల నాని, అద్దేపల్లి హరి, కొరగంటి పండు, మాదాసు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కొడాలి శివ (గుడ్లవల్లేరు) ఆధ్వర్యంలో.. :** మాజీ మంత్రి కొడాలి నాని పుట్టినరోజును పురస్కరించుకొని గుడ్లవల్లేరు మండలం వైసిపి నాయకులు కొడాలి శివ ఆధ్వర్యంలో శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, అన్నదానం మరియు పౌష్టికాహార పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, వైసిపి కృష్ణాజిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ లు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పిన్నమనేని రాఘవేంద్రరావు, లింగవరపు బాబి, కలపాల నాని, తోట సాయి, గుదే రవి, అనిల్, ఆడప హర్ష, జ్యోతుల మణికంఠ, వెంకీ, కుమార్, నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీలలో డా॥కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** అక్టోబర్ 12వ తేదీన డి.బి.జెయిన్ ఇండోర్ స్టేడియం తోరైపాకం, చెన్నై నందు 4వ ఆల్ ఇండియా మవాతికా షిటోరియో ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ – 2025 నందు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో గుడివాడకు చెందిన డా॥కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనమైన ప్రతిభ చాటారని డా॥కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. 14 సంవత్సరముల లోపు బాలికల వ్యక్తిగత ఆన్‌లైన్ కటా విభాగములో 9వ తరగతి విద్యార్థి బి.చాతుర్య సాయి శ్రీ, 5వ తరగతి విద్యార్థి సి.హెచ్. భవగ్య లు ద్వితీయ స్థానం మరియు 5వ తరగతి విద్యార్థులు కె.ఆనందిక, పి.పనీషా, ఎస్.తారుణ్య లు తృతీయ స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను మరియు కోచ్ ఎన్.వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# నేత్ర దానంతో అంధుల జీవితాల్లో వెలుగు..



**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఒకరి నేత్రాలు నలుగురి అందులకి వెలుగునిస్తాయనీ కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య అన్నారు. ఈనెల 21వ తేదీ రాత్రి 8 గంటలకు మూడో వార్డుకు చెందిన కొలుపాకుల వెంకటేశ్వరరావు (వయసు 85 సంవత్సరాలు) మృతి చెందారు. ఈ క్రమంలో వారి మేనల్లుడు జాలాది నాగేశ్వరరావు నాకు ఫోన్ చేసి మా మావయ్య మరణించినారు నేత్రదానము చేద్దాము వాళ్ళ అబ్బాయిలు కూడా ఒప్పుకున్నారు అని ఫోన్ లో మాట్లాడించి నారు వెంటనే విజయవాడ ఎల్.బి ప్రసాదు హాస్పిటల్ వారికి తెలియజేయగా రాత్రి 11 గంటలకు టెక్నీషియన్ మహేష్ రెండు నేత్రాలు సేకరించారు.. వారినేత్రాలు నలుగురికి అందులకి వెలుగు వస్తుందన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు..

## 3 నెలల 15రోజుల్లో రూ. 3,27,590/- లు



**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** స్థానిక పాటి మీద, జగన్నాధపురం లో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు భక్తులచే సమర్పించబడిన కానుకలు మ్రొక్కుబడుల హుండీలను దేవాదాయ శాఖ అధికారులు మరియు భక్తులు సమక్షంలో తెరచి లెక్కించగా 3 నెలల 15 రోజుల కాలమునకు రూ. 3,27,590/- అక్షరాల మూడు లక్షల ఇరవై ఏడు వేల ఐదు వందల తొంబై రూపాయలు ఆదాయముగా వచ్చినది అని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాల రావు ప్రకటనలో తెలియజేసినారు. ఈ కార్యక్రమమునకు పర్యవేక్షణ అధికారిగా గుడివాడ దేవాదాయ శాఖ తనిఖీదారు ఉయ్యూరు సుధాకర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోష్టి సభ్యులు భజన మరియు కోలాటక సంఘం సభ్యులు అర్చక స్వామి వేదాంతం అప్పలచార్యులు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ లింగం శివ రామ ప్రసాద్ (చిట్టి బాబు), ధర్మ కర్తల మండలి సభ్యులు నిమ్మగడ్డ కృష్ణారావు, చందు శ్రీనివాస్, పి. రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మి, గూడపాటి సుజాత, పంతంగి హేమ, జోగి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తుల నియామకానికి అర్జీలకు ఆహ్వానం



**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లాలో ఉన్న అన్ని న్యాయ సేవాధికార సంస్థ / కమిటీల మధ్యవర్తుల (మీడియేటర్ల) గా పని చేయుటకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సీనియర్ న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు మరియు న్యాయ విషయ నిపుణులు అర్హులన్నారు. ఆసక్తి గల వారు నిర్దేశిత అప్లికేషను ఫారం కొరకు సంబంధిత న్యాయ సేవాధికార సంస్థ / కమిటి కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేశారు. పూర్తి చేసిన అప్లికేషను ఫారంను ఈ నెల 28వ తేదీలోపు ఛైర్మన్ / కార్యదర్శి కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం లేదా మచిలీపట్నం లేదా చైర్మన్, మండల న్యాయ సేవాధికార కమిటీలకు అర్జీలు అందజేయాలని సూచించారు.

# డిసెంబర్ నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్..!

- నిబంధనలు ఉల్లంఘించినచో భారీగా జరిమానాలు.. చర్యలు..
- హెూటల్స్, లాడ్జింగ్స్ వారీతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమీషనర్ మనోహార్



**గుడివాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘంలో బుధవారం మున్సిపల్ కమీషనర్ యస్ మనోహర్ పట్టణంలోని హెూటల్స్ మరియు లాడ్జింగ్స్ వారితో మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హెూటల్స్ నందు లేదా లాడ్జిలలో శుభ్రతా ప్రమాణాలను పాటించవలసిందిగా తెలియజేశారు. అన్ని హెూటల్స్ / లాడ్జెస్ నందు తరచూ ఇన్స్పెక్షన్స్ కండక్ట్ చేయడం జరుగుతుందని.. శుభ్రత విషయంలో ఏమైనా లోపాలు తలెత్తినచో తదుపరి చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది. ప్రతి ఒక్కరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిలిపివేయాలని, పట్టణంలో డిసెంబర్ నుండి పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ చేయబడుతుందని తెలియజేసి, నిబంధనలు ఉల్లంఘించినచో భారీగా జరిమానాలు విధించబడునని మరియు చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది. ట్రేడ్ లైసెన్స్ లేనివారు తక్షణమే ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేయించుకోవాల్సిందిగా, హెూటల్స్ / లాడ్జెస్ పరిసర ప్రాంతాల్లో లిట్టరింగ్ (చెత్త వేయుట) జరగకుండా చూసుకోవాల్సిందిగా మరియు బయట చెత్త వేసినచో జరిమానా విధించబడునని అందరికి తెలియజేశారు. ఈ సమావేశం నందు అసిస్టెంట్ కమీషనర్ పి శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అందరు కూడా ఎంచుకున్న రంగాల్లో ఉన్నత స్థాయికి వెళ్ళాలి-ఎస్ఐ అర్జున్




**పెనుగంచిప్రోలు, అక్టోబరు 22 (వార్తాప్రభ) :** పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు మండల కేంద్రం లో శ్రీ చైతన్య స్కూల్లో 8,9, 10 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పరీక్ష నిర్వహించారు. పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థినీ విద్యార్థులు ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలని తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులతో కాసేపు సరదాగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ గా వచ్చిన గిరి సాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# పోస్ట్ ఆఫీస్ లో అంతా అయోమయం... గందరగోళం

● కవులూరు పోస్ట్ ఆఫీస్ లో కొనసాగుతున్న ఖాతాల వెరిఫికేషన్ ● ఎంత సొమ్ము గోల్ మాల్ అయ్యిందో తేల్చలేక పోతున్న పోస్టల్ శాఖ అధికారులు ● ఆగిపోయిన పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీలు ● ఇన్ వ్యాలీడు చూపిస్తున్న పలు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఖాతాలు ●కొండపల్లి పోస్ట్ ఆఫీస్ లో 21వ తేదీ రూ. 2 లక్షలు కట్టిన పోస్ట్ మాస్టర్ దివ్య ప్రియ ● మరో రూ. 2 లక్షలకు పైగా ఖాతాదారులకు చెల్లించినట్లు సమాచారం ● పెండింగ్ ఉన్న వారందరికీ సెటిల్ చేస్తామని చెబుతున్న పోస్ట్ మాస్టర్ దివ్య ప్రియ ● పోస్ట్ ఆఫీస్ పై నమ్మకం పోయిందంటున్న ఖాతాదారులు ● పోస్ట్ ఆఫీస్ లో తరచూ తలెత్తుతున్న సర్వర్ సమస్య





**జి.కొండూరు,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** కవులూరు పోస్ట్ ఆఫీస్ లో ఖాతాదారుల సొమ్ము పోస్ట్ మాస్టర్ దివ్య ప్రియ గోల్ మాల్ చేసిన విషయం తెలిసిందే.రెండవ రోజు బుధవారం కూడా ఖాతాల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగింది.అయితే పోస్ట్ ఆఫీసులో అసలు ఏం జరుగుతుందో తెలియడం లేదని, అంతా అయోమయం, గందరగోళంగా ఉందని ఖాతాదారులు గగ్గోలు పెడుతున్నారు. బుధవారం పెద్ద సంఖ్యలో ఖాతాదారులు కవులూరు, కొండపల్లి పోస్ట్ ఆఫీస్ కి చేరుకున్నారు. తాము ప్రతినెలా చెల్లిస్తున్న సొమ్ము ఖాతాల్లో జమ అయ్యింది, లేనిది తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఖాతా పుస్తకాల్లో ఎంట్రీ చేసి స్టాంపు ఉంటేనే డబ్బులు వస్తాయని, ఎలాంటి ఆధారాలు లేకపోతే డబ్బులు ఇచ్చేది లేదని, పోస్ట్ మాస్టర్ దివ్య ప్రియతో మాట్లాడుకో వాలని పోస్టల్ శాఖ అధికారులు చెప్పటంతో ఖాతాదారుల్లో మరింత భయం మొదలయింది. సుమారు రూ. 10 నుంచి రూ. 15 లక్షలకు పైగా ఖాతాదారుల్లో సొమ్ము గోల్ మాల్ అయినట్లు కవులూరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఎంత సొమ్ము గోల్ మాల్ అయ్యిందో పోస్టల్ శాఖ అధికారులు తేల్చలేక పోతున్నారు. సుకన్య సమృద్ధి యోజన కాలపరిమితి 15 సంవత్సరా లు కాగా ఆర్ డి (RD) కాలపరిమితి ఐదేళ్లు. అలాగే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీ లు మధ్యలో ఏ కారణం చేతనైనా డబ్బులు కట్టడం ఆపేస్తే పాలసీ కాల పరిమితి ముగిసే వరకు తిరిగి డబ్బులు చెల్లించే పరిస్థితి లేదు.ఆర్ డి అయితే మూడు సంవత్సరాల తరువాత కట్టిన సొమ్ము వెనక్కి ఇస్తారు.

**ఆగిపోయిన పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీలు:** కవులూరు పోస్ట్ ఆఫీస్ లో సుమారు 1450 మంది ఖాతాదారులు ఉండగా, వీరిలో చాలామంది పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నారు.పాలసీదారులు క్రమం తప్పకుండా పాలసీలు డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ పోస్ట్ మాస్టర్ డబ్బులు జమ చేయకుండా ఆ డబ్బులు సొంతానికి వాడుకోవడంతో పాలసీలు నిలిచి పోయాయి. వెరిఫికేషన్ లో ఇన్ వ్యాలీడు అని చూపిస్తున్నట్లు పోస్టల్ శాఖ అధికారులు చెబుతున్నారు.ఎన్ని నెలలు అయితే పెండింగ్ చూపిస్తుందో ఆ మొత్తాన్ని చెల్లించినట్లయితే తిరిగి పాలసీని కొనసాగించుకోవచ్చని అంటున్నా రు.

**కొండపల్లి పోస్ట్ ఆఫీస్ లో రూ. 2 లక్షలు కట్టిన పోస్ట్ మాస్టర్ దివ్య ప్రియ :** కొండపల్లి పోస్ట్ ఆఫీస్ లో అక్టోబర్ 21వ తేదీ సాయంత్రం రూ. 2 లక్షలు కట్టినట్లు పోస్ట్ మాస్టర్ దివ్య ప్రియ కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే అదే రోజు రాత్రి కవులూరు గ్రామంలో కొంతమంది ఖాతాదారుల కు రూ.2 లక్షల పైగా చెల్లించినట్లు తెలిసింది.పెండింగ్ ఉన్న వారందరికీ సెటిల్ చేస్తామని పోస్ట్ మాస్టర్ కుటుంబ సభ్యులు ఘంటాపథముగా చెబుతు న్నారు. ఎంక్వయిరీ ఎప్పటికి పూర్తవుతుందో ఎప్పుడు డబ్బులు ఇస్తారో అని ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు.

**పోస్ట్ ఆఫీస్ లో తరచూ తలెత్తుతున్న సర్వర్ సమస్య :** కవులూరు పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు వెరిఫికేషన్ లో తరచుగా సర్వర్ సమస్య తలెత్తుతోంది.దీంతో వెరిఫికేషన్ ప్రక్రియ నత్తనడ కగా సాగుతోంది.పోలీసులకు పహారాలో పోస్టల్ శాఖ అధికారులు ఏరిఫికేషన్ చేస్తున్నారు. అయితే పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు ఎవరూ కూడా కవులూరు పోస్ట్ ఆఫీస్ కి వచ్చి భయాందోళనలో ఉన్న ఖాతాదారులకు కనీసం భరోసా ఇవ్వలేదు.

**పోస్ట్ ఆఫీస్ పై నమ్మకం పోయింది:** సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్స్ అన్న భరోసా తో పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకం,ఆర్ డి (RD) ,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ లు కడుతున్నామని, పోస్ట్ మాస్టార్ ఖాతాదారుల సొమ్ము స్వాహా చేస్తున్నారని, ఇటీవల ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, సున్నంపాడు పోస్ట్ ఆఫీస్ లోనూ ఇలానే పోస్ట్ మాస్టర్ ఖాతాదారుల సొమ్ము లక్షల్లో కాజేశారని పోస్ట్ ఆఫీస్ లపై నమ్మకమే పోయిందని ఖాతాదారులు చెప్పుకోవడం కోసం మెరుపు.

## ప్రసూతి సమయంలో వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**పిఠాపురం, అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఆధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్న తరుణంలో ప్రసూతి సమయంలో అందించే సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు ఇందుకు సంబంధించిన సేవలపై అనుభవజ్ఞులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం క్యాంపు కార్యాలయం నుంచి కాకినాడ జిల్లా కలెక్టర్, పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలుకి చెందిన దొండపాటి శ్రీదుర్గ పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డను ప్రసవించిన అనంతరం అపస్మారక స్థితికి చేరుకోవడం, కాకినాడ ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన ఘటనపై సమీక్ష నిర్వహించారు. ప్రసూతి సమయంలో వైద్య సేవల విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యంగా ఉండకూడదని, అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గర్భిణులకు వైద్యం నుంచి ప్రసవం వరకూ, అనంతర వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సక్రమంగా అందాలని చెప్పారు. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలి విధి నిర్వహణ తీరు, ఇతర సిబ్బంది వ్యవహారంపై విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. పిఠాపురం ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, నియోజకవర్గంలో వైద్యం అందించే విధానం అందరికీ ఒక మోడల్ గా నిలవాలని.. ఆ దిశగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లాలో మెటర్నల్ డెత్ ఆడిట్ నిర్వహణ గురించి ఆరా తీశారు. ప్రసూతి మరణాలు సీరియస్ గా తీసుకోవలసిన అంశమనీ, ఇలాంటి మరణాలు సంభవించినప్పుడు తక్షణమే నిపుణులైన వైద్యుల బృందంతో సమగ్రంగా విచారణ చేసి కారణాలను నమోదు చేయాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శ్రీదుర్గ ప్రసూతి మరణంపై, పుట్టిన బిడ్డ ఆరోగ్య స్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ఆసుపత్రులపై వైద్యులు, ఇతర సిబ్బంది తమ విశ్వాసాల ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించి – ప్రభుత్వ ఆసుపత్రులను వ్యక్తిగత విశ్వాసాల ప్రచారానికి వేదికలుగా చేయకూడదన్నారు. పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలుకి చెందిన శ్రీదుర్గ మరణంపై ఉప ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కాన్ఫరెన్స్ లో శాసనమండలి విప్ పిడుగు హరిప్రసాద్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర పాల్గొన్నారు.

## విజయవాడ ఎంజీ రోడ్డులో కీర్తిలాల్స్ తన కొత్త షోరూమ్ ప్రారంభం



**విజయవాడ,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** వజ్రాల ఆభరణాల పరిశ్రమలో ప్రసిద్ధ సంస్థ గ్లో బై కీర్తిలాల్స్ విజయవాడలో తన 8వ రిటైల్ షోరూమ్ ను ప్రారంభించింది. నగరంలోని ఎంజీ రోడ్డు దరి కళానికేతన్ ఎదురుగా ఏర్పాటుచేసిన ఈ షోరూమ్ కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాండ్ విస్తరణకు మరియు సున్నితమైన, అధిక నాణ్యత గల సహజ వజ్రాల ఆభరణాలను మరింత విస్తృత వినియోగదారుల వర్గానికి అందించాలనే లక్ష్యం తో షోరూం ప్రారంభించామన్నారు. ముఖ్యంగా జెన్ జెడ్ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆధునిక డిజైన్ లను అందించడంలో ఈ విస్తరణ కీలకమైన ముందడుగుగా నిలుస్తోందన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ షోరూమ్ లో తేలికపాటి సహజ వజ్రాల ఆభరణాల అద్భుతమైన సేకరణను ప్రదర్శించామని, వీటి ధరలు రూ. 7 వేల నుంచి ప్రారంభమవుతాయన్నారు. యువత యొక్క అభిరుచులు మరియు ఆధునిక జీవనశైలికి అనుగుణంగా రూపొందించబడిన ఈ సేకరణ. ఆధునిక సౌందర్యాన్ని కాలాతీత సొగసుతో మిళితం చేస్తూ, రోజువారీ ధారణకు మరియు ప్రత్యేక సందర్భాలకు సముచితంగా ఉండేలా రూపొందించబడిందన్నారు. గ్లో బై కీర్తిలాల్స్ యొక్క ప్రధాన ప్రత్యేకత హస్తకళ పట్ల దాని అంకితభావం అని, ప్రతి ఆభరణం సంస్థ యొక్క అంతర్గత, అత్యాధునిక తయారీ కేంద్రంలో, నైపుణ్యం కలిగిన హస్తకళాకారుల చేత అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో జాగ్రత్తగా రూపొందించబడుతుందన్నారు. ఈ నైపుణ్యతతో కూడిన తయారీ ప్రక్రియ వల్ల ప్రతి వజ్రం అద్భుత ప్రకాశంతో మెరుస్తూ, ప్రతి ఆభరణం నాణ్యత మరియు మన్నిక యొక్క అత్యున్నత ప్రమాణాలను అందు కునేలా చేస్తుందని చెప్పారు. విజయవాడ నగరంలో 'గ్లో బై కీర్తిలాల్స్'ను పరిచయం చేస్తున్నామని, నాణ్యతపై రాజీ పడకుండా, యువ కస్టమర్ల ప్రత్యేక వ్యక్తిత్వం మరియు ఆశయాలను ప్రతిబింబించే ఆభరణాలను అందించడం ద్వారా వారితో బలమైన అనుబంధాన్ని నిర్మించడమే మా లక్ష్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో గ్లో బై కీర్తిలాల్స్' ఫ్రాంచైజీ పార్టనర్ సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి జీవిత చరిత్ర ను కలెక్టర్ కు వివరించిన ఆలయ ప్రధాన అర్చకులు



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాకు పెనుగంచిప్రోలు పుణ్యక్షేత్రం అయినా శ్రీ తిరుపతమ్మ గోపయ్య సమేత అమ్మవారి చరిత్రను తిరుపతమ్మ ఆలయ ప్రధాన అర్చకులు మదిబోయిన గోపి బాబు మరియు ఆలయ ఈవో కిషోర్ కుమార్ లు వివరించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైనటువంటి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వరాన జన్మించినదనీ, శ్రీ తిరుపతమ్మ అమ్మవారు గోపయ్య స్వామి వారు మేనత్త మేనమామ పిల్లలన్నారు. గోపయ్య స్వామి వారిది పెనుగంచిప్రోలు గ్రామం లోని తిరుపతమ్మ అమ్మవారికి కళ్యాణం సమయంలో శ్రీ అమ్మవారి తల్లిదండ్రులు ఆవుని ఇచ్చి అప్పగింతలు చేయడమైనది. తిరుపతమ్మ అమ్మవారు దైవాంశం అయినందున అత్తవారింట ఆరళ్ళ మొదలైన తరువాత ఈ ప్రాంతమంతా పశువులకి మేత లేకపోవడం వల్ల శ్రీ గోపయ్య స్వామి వారు మరియు తోటి వారు ఉత్తరారణ్యం గోవులను కాయటానికి వెళ్లడం జరిగింది. అత్తవారింట ఆరాళ్ళతో మరియు గోపయ్య స్వామి ఉత్తరార్ణ్యం వెళ్లడం వల్ల శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి అనారోగ్యం పాలైంది. అత్తా తోడు కోడలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని గుడ్లచావిడిలో పడవేయడం జరిగింది. అక్కడ ముదిరాజు పాప్మాంబ తోడుగా ఉన్నారు. ఒకరోజు గోపయ్య స్వామి వారికి ప్రాత కాలంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి అనారోగ్యం సోకినట్లు కల వచ్చింది. వెంటనే గోపయ్య స్వామి వారు పెనుగంచిప్రోలు వచ్చారు. గోపయ్య స్వామి వారి అమ్మ మరియు వదిన తిరుపతమ్మ అమ్మవారు పుట్టింటికి వెళ్లిందని అబద్ధం చెప్పడం జరిగింది. గోపయ్య స్వామివారు తిరిగి ఉత్తరారణ్యం బయలుదేరినప్పుడు మునిగేట్లో ఉన్న ముత్తైదువులు గోపయ్య స్వామి వారికి శ్రీ తిరుపతమ్మవారు అనారోగ్యం పాలైనట్లు గొర్ల చారులో ఉన్నట్లు తెలియపరిచారు. అనంతరం గోపయ్య స్వామి శ్రీ తిరుపతమ్మ పలకరించి నచ్చజెప్పి ఉత్తరారణ్యం బయలుదేరారు. అప్పుడు శ్రీ తిరుపతమ్మ అమ్మవారు స్వామి మీరు వెళ్ళవద్దు నాకు కీడు శంకిస్తుంది అని చెప్పినా వినకుండా బయలుదేరారు. ఉత్తరార్ణంలో గోవులను కాసేవారు భయ ఆందోళనతో శ్రీ గోపయ్య స్వామి వారికి అత్తగారిచ్చిన అరుణ ఆవు వుని పెద్దపులి తీసుకెళ్లి చంపినట్లు చెప్పడం జరిగింది. తర్వాత గోపయ్య స్వామి వారు ఆ పులితో పోరాడి వీరమరణం పొందారు. సామాన్య పులినైతే సమహరించగల సామర్థ్యం కలిగిన గోపయ్య స్వామి వారు జ్యేష్టా దేవి ఆవహించడం వలన ఆ పులితో పోరాడి వీరమరణం పొందడం జరిగింది. ఈ విషయాన్ని అమ్మవారు దివ్య దృష్టితో గ్రహించి గోపయ్య స్వామి వారికి ఆపద సంభవించినట్లు స్వామి వారు లేకుండా నేను ఉండలేను అనుకుంటూ గ్రామాధికారుల అనుమతితో. అగ్ని ప్రవేశం అనుమతి అడిగారు. ఈ గ్రామాధికారులు గ్రామ ప్రజల సమక్షంలో శ్రీ అమ్మవారికి చాలా చాలా కాగుతున్న కళాయి నుండి నూనె నుండి ఉంగరం తీసి బయటికి చూపించే పరీక్షను పెట్టారు. అనంతరం ఉత్తరార్యం నుండి గోపయ్య స్వామి వారి రక్తపు ఆనవాళ్ళతో తోటి పాలేరు వారు వచ్చారు. ఈ విషయానికి ఈ విషయమై పెదకంచి ప్రోలు ను (పెనుగంచిప్రోలు )గ్రామ ప్రజలు మరియు పెద్దలు ఆశ్చర్యంతో శ్రీ అమ్మవారికి నమస్కరించి అగ్ని ప్రవేశం ఏర్పాటు చేసి నారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి అగ్ని ప్రవేశం చేసే ముందు తరతరాలుగా మీ వంశస్తులే అర్చకత్వం చేయాలని పసుపు కుంకుమ ప్లేట్ ఇచ్చినట్లుగా చెప్పి ఉన్నారు. అనంతరం శ్రీ అమ్మవారు యోగాగ్ని ప్రవేశం చేసి వెలిశారు. అప్పటినుండి శ్రీ అమ్మవారికి వారికి దేవాలయం ఏర్పాటు చేసినారు .భక్తులు కోరికలు నెరవేస్తున్నారు. రైతులు పండిన తొలి పంటను శ్రీ అమ్మవారికి సమర్పిస్తున్నారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు రంగుల మహోత్సవం రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. మరియు పెద్ద తిరునాళ్లు, చిన్న తిరునాళ్ళు ప్రతి సంవత్సరం మాఘమాసం పాల్గొనమాసంలలో జరుగుతాయి. పెద్ద తిరుణాలలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. చిన్న తిరుణాలలో పుట్టింటి పసుపు కుంకుమ పండ్లు అనిగిండ్లపాడు నుండి తీసుకురావడం జరుగుతుంది కలెక్టర్ లక్ష్మి శ కు తెలిపారు.అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చరిత్ర ఇలా అని అవాక్కయ్యారు. ఇలాంటి అప్పుడు అమ్మవారికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం కు వివరిస్తామని అన్నారు..

## బి.వి.ఆర్. యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం



**తోట్లవల్లూరు,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** బివిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొమ్మారెడ్డి వెంకట రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం తోట్లవల్లూరు లయన్స్ నిత్యాన్నదాన సేవా కేంద్రంలో పేదలకు బి.వి.ఆర్ యూత్ ప్రతినిధి బోలెం కోటేశ్వరరావు (కోటి) ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. సామాజిక సేవలో యువతను ముందు ఉంచుతూ ప్రోత్సహిస్తున్న బొమ్మారెడ్డి వెంకటరెడ్డి స్ఫూర్తితో ఆయన పుట్టినరోజు వేడుకలలో భాగంగా గత మూడు రోజులుగా వివిధ సేవా కార్యక్రమాలను బి వి ఆర్ యూత్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలో స్థానిక లయన్స్ అన్నదాన కేంద్రంలో కోటేశ్వరావు సతీమణి బోలెం సోనీ , బి వి ఆర్ యూత్ ప్రతినిధి బయ్యవరపు దుర్గాప్రసాద్ వృద్ధులు, పేదల సమక్షంలో కేకును కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అన్నదాన సేవా కేంద్రం ప్రతినిధి, సీనియర్ రిపోర్టర్ వల్లూరు మోహన్ కుమార్ పాల్గొన్నారు.

## ఈ నెల 26 న ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన



**పెడన,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లూరి చిన్నా ఆర్య వైశ్యులకు బుధవారం ఉక ప్రకటన లో విజ్ఞప్తి చేసారు.28వ ఆర్యవైశ్య కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని బంటుమిల్లి రోడ్డు లోని స్థానిక చిట్టూరి మాధవరావు తోటలో ఏర్పాటు చేశారు.సంఘం అధ్యక్షులు చిన్నా మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ఆర్యవైశ్య దంపతులచే శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతములు మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు నృత్యకారిణి సబ్బిశెట్టి లహరి భగవద్గీత గోల్డ్ మెడలిస్ట్ చిట్టూరి ధరణి సారథ్యంలో బాల బాలికలకు పలు ఆటలు పాటలు కర్ర సాము పోటీల నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వబడును అని తెలియజేశారు. పెడన పట్టణ మండల పరిసర ప్రాంత ఆర్య వైశ్యులు అందరూ పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వీరమాచినేని సత్య ప్రసాద్ 65 వ జన్మదిన వేడుకలు




**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** సేవా కార్యక్రమాలకు కేరాఫ్ గా నిస్వార్థంగా పేద ప్రజలకు సేవలందిస్తున్న వీరమాచినేని సత్యప్రసాద్, శ్రీదేవి అభినందనీయులని గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు అన్నారు. బుధవారం హనుమాన్ జంక్షన్ లో వీరమాచినేని సత్యప్రసాద్ జన్మదినం సందర్భంగా జరిగిన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 25 సంవత్సరాలుగా నిస్వార్థంగా సత్యప్రసాద్, శ్రీదేవి సేవలు అందిస్తున్నారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కానుమోలు శ్రీ చింతా శీతయ్య జూనియర్ కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి వి రమణ మాట్లాడుతూ నిస్వార్థ సేవకు నిజమైన నిదర్శనం గుర్తింపుగా ప్రజల అభిమానం సత్యప్రసాద్ కు ఉందని అంతకంటే మానవ జన్మకు ఎం కావాలని అన్నారు. ముందుగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ జన్మదినం సందర్భంగా పలువురు అభిమానులు సత్య ప్రసాద్ , శ్రీదేవి దంపతులను ఘనంగా శాలువాలతో పూల దండలతో ముంచెత్తారు. వేలేరు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ ఎం కొమ్మా విజయ్ కు జిల్లా స్థాయిలో ప్రతిష్టాత్మకమైన పదవి పొందిన సందర్భంగా కొమ్మా విజయ్ దంపతులను సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. అలాగే జన్మదినం సందర్భంగా స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిరుపేదలైన నిర్భాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వ్యాపారం చేసుకునే రాముడు కు తోపుడు బండి , ఇందిరానగర్ కు చెందిన ముత్యాల సువర్ణరాజు కు టిఫిన్ బండి, బాపులపాడు హరిజనవాడకు చెందిన పిల్లా సువార్తమ్మ కు టిఫిన్ బండి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి అందజేశారు. అలాగే బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు క్రీడా పరికరాలు, లాబ్ పరికరాలు అందించారు.ఈ కార్యక్రమంలో మెడివ్యాలీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఎం.డి, హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పంచకర్ల రమేష్ చక్రవర్తి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, బాపులపాడు మండల విద్యాశాఖ అధికారి రాం బాలా సింగ్, తుమ్మల దశరథ రామయ్య, వీరమాచినేని బుజ్జి, టౌన్ పార్టీ టి. డి పి అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, గన్నవరం ఏ ఎం సి డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, రిటైర్డ్ పి ఇ టి, లయన్ అక్కినేని రాఘవేంద్రరావు ,లయన్ కళ్ళేపల్లి నారాయణ రావు, లయన్ తాడి రంగారావు , కడగల శ్రీనివాసరావు, గొట్టాపు వాసుదేవరావు, దాసరి బెనర్జీ,అల్లంశెట్టి శ్రీనివాసరావు,మొవ్వా రామారావు, మేడేపూడి రామమోహన్ రావు,యార్లగడ్డ సత్యన్నారాయణ, పోతుమర్తి సత్యన్నారాయణ, జాస్తి భూపతి, పలువురు ఫేస్ బుక్ ద్వారా ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. బాపులపాడు మండలం లోని విద్యారంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న స్వాములకు సద్ది ప్రారంభం




**పెనుగంచిప్రోలు,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు నుండి మధిర వేళ్ళు రోడ్డు ప్రక్కనే వున్న శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నందు భక్తుల సహకారంతో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో గడిచిన 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అయ్యప్ప దీక్ష స్వాములకు ఏర్పాటు చేసే సద్ది కార్యక్రమాన్ని బుధవారం అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బెనర్జీ నిర్వాహకులు గింజుపల్లి వెంకటేశ్వరరావు, ఆలయ వంశపారంపార్య ధర్మకర్త కొమరగిరి రఘు రామారావు, మాజీ జెడ్ పి టీ సీ గజ్జి కృష్ణమూర్తి, రేగండ్ల రవి లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పలువురు దాతల సహకారంతో స్వామి దేవస్థానంలో మాల ధరించిన స్వాములకు సద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే దీక్ష స్వాములకు సద్ది వండేందుకు కావాల్సిన వంటపాత్రలను సుమారు లక్ష రూపాయల వ్యయంతో గ్రామానికి చెందిన గుగ్గులోతు బ్రహ్మం వెంకాయమ్మ దంపతులు విరాళంగా అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్వాములు పాల్గొని సద్ది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## సంత మార్కెట్ ను ముంచెత్తున భారీ వర్షం

### నివాస గృహాల్లోకి చేరుకున్న వర్షపు నీరు



**కోడూరు,అక్టోబరు 22 (వార్తాప్రభ) :** బుధవారం నాడు కురిసిన భారీ వర్షం వల్ల కోడూరు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని అంతర్గత రోడ్లు బురదమయంగా తయారయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. కోడూరు గ్రామపంచాయతీలోని ప్రధాన సంత మార్కెట్ లో భారీ వర్షాపు నీరుతో నిండిపోయింది. సంత మార్కెట్లో నివాసముంటున్న నివాస గృహాల్లోకి వర్షపు నీరు చేరుకుంది. దీంతో స్థానిక కాలనీవాసులు ఇళ్లలోకి చేరిన నీటిని బయటికి పంపించడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన అంతా కూడా అక్కడ నివాసం ఉండడంతో నివాస గృహాల్లోకి వర్షపు నీరు రావడంతో చేసేదేమీ లేక రోడ్డు మీదకు వచ్చి ఉంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణ నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188